RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 217 బుధవారం 05 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కృష్ణా జలాల్లో తెలంగాణకు 70% వాటా!

- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్‌లకు అనుమతులివ్వండి
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు
- సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- గోదావరిపై రాష్ట్ర ప్రాజెక్టులకు శాశ్వత కేటాయింపులు జరపాలని విన్నపం
- ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్లపై ఫిర్యాదు
- సాగునీటి పథకాలకు 50 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణం అందించాలని అభ్యర్థన
- పునర్విభజన చట్టానికి విరుద్ధంగా 'బనకచర్ల'



"కృష్ణా నదీ పరీవాహకం 70% తెలంగాణలో ఉంటే 30% మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉంది.అందువల్ల కృష్ణా జలాల్లో 70% వాటా తెలంగాణకు కేటాయించండి. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోండి" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు విన్నవించారు.ఆయన సోమవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి దిల్లీలో కేంద్ర మంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీలను కలిశారు. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందించారు. "కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66%, తెలంగాణకు 34% నీటి కేటాయింపులు చేసింది. ఫలితంగా మేం ఏళ్లుగా నష్టపోతూ వస్తున్నాం. ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్... తన కేటాయింపులకు మించిన నీటిని తరలించుకుపోయింది. ఇకపై నీటి తరలింపు వివరాలు 2 లో

### తెలంగాణ సర్కార్‌కు
## సుప్రీం కోర్టు షాక్




- ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు నేడు సుప్రీం కోర్టులో జరిగిన విచారణ
- సుప్రీం.. స్పీకర్ పై ఆగ్రహ వ్యక్తం!
- 10 మంది ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా
- ప్రకటించాలని స్పీకర్ కు ఉత్తర్వులు జారీ
- హైకోర్ట్ సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ సెక్రెటరీ ప్రత్యేక బెంచ్‌కు అప్పీల్

### సీఎం వైఖరిని చూసి
## ఊసరవెల్లి సైతం ఉరేసుకునే పరిస్థితి




- ప్రతీ అంశంలో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం
- విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర
- బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని బజారు కీడ్చారు
- యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలి

## తిరుమల కాలినడక మార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ కీలక ఆదేశాలు..!




- తాజాగా నడక మార్గంలో గాలిగోపురం వద్ద తెల్లవారుజామున చిరుత సంచారం
- మధ్యాహ్నం రెండు గంటల వరకు 12 ఏళ్ల లోపు పిల్లలను నడక మార్గంలో అనుమతించాలని నిర్ణయం
- మధ్యాహ్నం తర్వాత భక్తులు గుంపులుగా నడక మార్గం అనుమతి

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో మరోసారి రేవంత్ భేటీ




- 2024-25 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ. 1, 468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రమంత్రికి వినతి
- సీఎంఆర్ డెలివరీ గడువును పొడిగింపు
- సీఎం రేవంత్ వెంట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### గాంధీ ఆస్పత్రిలో ఆరోగ్య మంత్రి
## ఆకస్మిక తనిఖీలు




బయటపడ్డ షాకింగ్ నిజాలు

పలువురు డాక్టర్లు విధులకు గైర్హాజరు కావడాన్ని గుర్తించిన మంత్రి సీరియస్

ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై మంత్రి తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం

ఆయా డాక్టర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూపరింటెండెంట్, డీఎంఈను ఆదేశించారు

### కీలక దశకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్
## రెస్క్యూ ఆపరేషన్



- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో మరో ముందడుగు
- ఎలాంటి ఆటంకం లేకుండా 8 మంది కార్మికుల జాడ కనుగొనేందుకు సహాయక చర్యలు
- పెద్దమొత్తంలో సీపేజ్ వాటర్, మట్టి పడటంతో టన్నెల్లో బురద పేరుకుపోయి సహాయక చర్యలకు ఆటంకం

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో మరో ముందడుగు పడింది. సహాయకచర్యలకు ఆటంకంగా ఉన్న బురద, శిథిలాలు తొలగించేందుకు కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరించారు. దీంతో సహాయక చర్యలు వేగవంతం కానున్నాయి. టన్నెల్‌లో 11 రోజుల క్రితం గల్లంతైన 8 మంది కార్మికుల జాడ కనుగొనేందుకు సహాయక చర్యలు ఎలాంటి ఆటంకం లేకుండా సాగనున్నాయి. త్వరలో తప్పిపోయిన వారి ఆచూకీ దొరుకుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత నెల 22న జరిగిన ప్రమాదంలో తప్పిపోయిన వారి ఆచూకీ కోసం 11 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ, వివరాలు 2 లో

### చైనాపై అమెరికా
## 'డబుల్' ఎఫెక్ట్




- చైనా ఉత్పత్తులపై విధించిన సుంకాలు రెట్టింపు
- సుంకాల విషయంలో చైనాకు అమెరికా గట్టి షాక్
- కెనడా, మెక్సికోకు లభించని ఊరట
- ఉక్రెయిన్‌కు అమెరికా మిలిటరీ సాయం నిలిపివేత
- చమురు,సహజవాయువు,విద్యుత్తుపై 10% సుంకం

## మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ సర్కార్‌కు సుప్రీం షాక్



బీఆర్ఎస్ బీ ఫారం మీద గెలిచి, అధికార పార్టీలోకి మారిన 10 ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం.. స్పీకర్ పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజాప్రతినిధుల పదవీ కాలం పూర్తయ్యే వరకు కూడా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే ఇంక విలువలు ఏముంటాయని స్పీకర్ ను ప్రశ్నించింది. అయితే దీనిపై స్పందించిన స్పీకర్ తరపున న్యాయవాది.. ఇప్పటి వరకు తమకు నోటీసులు అందలేదని కోర్టుకు తెలిపారు. వీరి వాదన పరిగణలోకి తీసుకొని ఈ కేసులో ప్రతివాదులైన అసెంబ్లీ సెక్రెటరీ, స్పీకర్, రాష్ట్రప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైకోర్ట్ రిజిస్ట్రార్ కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.ఈ నోటీసులకు మార్చ్ 22 లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ధర్మాసనం మార్చ్ 25కు వాయిదా వేసింది. అయితే తమ పార్టీ బీ ఫారం మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేలా ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్ట్ సింగిల్ బెంచ్.. ఆ 10 మంది ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ కు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్ట్ సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ.. అసెంబ్లీ సెక్రెటరీ ప్రత్యేక బెంచ్ కు అప్పీల్ చేసుకోగా.. అనర్హులుగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకోవాలో స్పీకర్ నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. కాగా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది ధర్మాసనం.

## సీఎం వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరేసుకునే పరిస్థితి



ప్రతీ అంశంలో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకంపై కూడా తన నాలుకను మడత పెట్టి నిస్సిగ్గుగా నిధుల సమీకరణ కోసం వేలాల బాట పట్టిండు అని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. భూముల వేలంపై మారిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరి వేసుకునే పరిస్థితి నెలకొన్నది అని విమర్శించారు. "ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని" నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కార్చిండు. తాము అధికారంలోకి వస్తే ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము అంటూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి ఇపుడు వేల కోట్ల విలువైన భూములను అగ్రాస్ వేసేందుకు తెరలేపిండు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర**

ప్రభుత్వ భూములను అమ్మబోమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి మూడు నెలలైనా గడవక ముందే విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారు. పవిత్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలను నీటి మూటలు చేస్తూ, నిధుల సమీకరణ పేరుతో ఇప్పుడు నిస్సిగ్గుగా భూములను అడ్డికి పావుశేరుకు అమ్ముతుండటం కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతున్నది. మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియమకానికి (ఆర్ఎఫ్‌పీ) గత నెల 28న టెండర్లు పిలవడం దిగజారుడు తనానికి పరాకాష్ట అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**భూములను అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం..**

కంచ గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25 పరిధిలోని 400 ఎకరాలను బ్యాంకర్లకు తనఖా పెట్టిన సమయంలో ప్రభుత్వం 25 కోట్లకు ఎకరం చొప్పున రూ.10వేల కోట్లు ఇప్పటికే సమీకరించింది. ఇప్పుడు ఇదే భూమిని వేలం వేసి దాదాపు రూ.30వేల కోట్లను సమీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఒకవైపు బ్యాంకులో తనఖా పెట్టడం, మరోవైపు తనఖా పెట్టిన అవే భూములను వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కపట బుద్ధిని ఆధారాలతో సహా బయటపెట్టాను అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**అసెంబ్లీలో నిలదీస్తే.. భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు..**

జూన్ 26, 2024 నాడు విడుదల చేసిన జీవో ఎంఎస్ 54తో ఎకరానికి 75 కోట్ల చొప్పున మొత్తం 30వేల కోట్ల విలువైన భూములను అమ్ముతున్నారని నేను అసెంబ్లీలో నిలదీస్తే.. అలాంటిదేమి లేదని, టీజీఐఐసీకి చేస్తున్న భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు. నిండు సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు తప్పుడు సమాధానం చెప్పి, సభను, సభ్యులను తప్పుదోవ పట్టించారు. అసెంబ్లీ అయ్యిందో, లేదో వెంటనే అదే భూమిని తనఖా పెట్టి రూ. 10వేల కోట్ల రుణం తెచ్చుకున్నరు. మల్లా అసెంబ్లీ మొదలయ్యే లోపే ఇప్పుడు అదే భూమిని అమ్మకానికి టెండర్లు పిలుస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు.

**బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని బజారు కీడ్చారు..**

అధికారంలోకి రాగానే దివ్యమైన రాష్ట్రాన్ని దివాలా దివాలా అని దిగజారుడు రాజకీయాలు చేశారు. బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని, ప్రతిష్టను బజారు కీడ్చారు. మూసీ సుందరీకరణ, హైడ్రా అంటూ లేనిపోని భయాందోళనలు సృష్టించి హైదరాబాద్ బ్రాండ్‌ను దెబ్బతీశారు. మొత్తంగా బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణను మీ 14నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారు. తలాతోకలేని విధానాలు, నిర్ణయాల వల్ల రాష్ట్ర రాబడి తగ్గడం వల్ల చివరకు ప్రభుత్వ భూములను అమ్ముకొని ఆదాయం సమకూర్చుకునే స్థాయికి దిగజారారు. ఆ భూములను అమ్ముకోవాలన్నా మీకు, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ పదేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధిని ప్రచారం చేసుకోకతప్పడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలి..**

కేసీఆర్ చేసిన అభివృద్ధి మీరు ఎంత ప్రయత్నం చేసి దాచినా దాగదు. అసత్యాలు ప్రచారం చేయడం, ప్రతిపక్షాలను బుకాయించడం వంటివి ఇకనైనా మానుకోవాలని హితవు పలుకుతున్నా. భూములు అమ్మబోమని ప్రజలను, అసెంబ్లీని సైతం తప్పుదోవ పట్టించినందుకు యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అమ్మితే స్మశానానికి కూడా జాగ ఉండదన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు స్మశానాలకు భూములు ఎక్కడ పుట్టిస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## గాంధీ ఆస్పత్రిలో ఆరోగ్య మంత్రి ఆకస్మిక తనిఖీలు

హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలువురు డాక్టర్లు విధులకు గైర్హాజరు కావడాన్ని గుర్తించిన మంత్రి సీరియస్ అయ్యారు. వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నేరుగా అవుట్ పేషెంట్ వార్డుకు వెళ్లి, ఓపీలో ఉన్న పేషెంట్లతో మాట్లాడారు. డాక్టర్ల అటెండెన్స్ షీట్ తెప్పించుకుని పరిశీలించారు. ఓపీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడంపై మంత్రి సీరియస్ అయ్యారు. ముందస్తు సమాచారం లేకుండా డ్యూటీకి గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా డాక్టర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూపరింటెండెంట్, డీఎంఈను ఆదేశించారు.ఓపీ, ఐపీ, ఎంసీహెచ్, ఐవీఎఫ్, ఓపీ డయాగ్నస్టిక్ సర్వీసెస్, స్కానింగ్ వార్డులను పరిశీలించారు. ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై మంత్రి తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ ఇవ్వాలని డీఎంఈను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# కీలక దశకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్

మొదటిపేజీ తరువాయి



నేవీ, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే, ర్యాట్‌హోల్ మైనర్స్, ఎన్జీఆర్ఐ ఇలా 12 విభాగాలకు చెందిన దాదాపు 650 సభ్యులతో నిర్విరామంగా సహయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ ఆచూకీ లభించకపోవటంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.ప్రమాద సమయంలో పెద్దమొత్తంలో సీపేజ్ వాటర్, మట్టి పడటంతో టన్నెల్లో బురద పేరుకుపోయి సహయక చర్యలకు ఆటంకంగా మారింది. అదే సమయంలో టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) ధ్వంసం అయ్యింది. మిషన్‌కు అను సంధానంగా పనిచేసే కన్వేయర్ బెల్ట్ సైతం దెబ్బతింది.దీంతో టన్నెల్‌లో ఉన్న శిథిలాలు, బురద అలాగే ప్లాస్మా కట్టర్స్ ద్వారా తొలగిస్తున్న టీబీఎం మిషన్ పరికరాల తొలగింపు సమస్యగా మారింది. ఇప్పటి వరకు లోకో ట్రైన్ ద్వారా రెండు బోగీలలో వాటిని తొలగిస్తూ వచ్చారు.ఒకసారి లోకో ట్రైన్ లోపలికి వెళ్లి రావటానికి మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. అంటే ఈ లెక్కన బురద, శిథిలాలు తొలగించేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉండటంతో సహయక చర్యలు వేగవంతం కావాలంటే కన్వేయర్ బెల్ట్ పునరద్దరణే శరణ్యమని నిర్ణయించారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో కూడ ఇదే అంశాన్ని ప్రతిపాదించారు. దీంతో వెంటనే కన్వేయర్ బెల్ట్ పునరుద్దరణ పనులు చేపట్టారు. ఇంజనీయర్లు రెండు రోజులు శ్రమించి ఇవాళ సాయంత్రం దాన్ని ప్రారంభించారు.ప్రస్తుతం వ్యర్దాలను ఈ బెల్ట్ ద్వార బయటికి పంపుతున్నారు. ఈ బెల్ట్ ద్వారా గంటకు 8 వందల టన్నుల వ్యర్దాలను బయటికి పంపే సామర్థ్యం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో టన్నెల్‌లో భారీగా పేరుకుపోయిన మట్టి, బురదను త్వరిత గతిన తొలగించే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం దాదాపు10 వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టి, బురద ఉన్నట్టు చెబుతున్నారు. కన్వేయర్ బెల్ట్ పునరుద్దరణతో తప్పిపోయిన వారి ఆచూకీ త్వరలోనే గుర్తించవచ్చని అభిప్రాయపడుతున్నారు. గ్రౌండ్ పేనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వివరించారు.రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగాలను గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకొస్తున్నట్టు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారుతున్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. మొత్తంగా కన్వేయర్ బెల్ట్ ను పునరుద్దరించి సహాయకచర్యలు చేపట్టడం మాత్రం రెస్క్యూ ఆపరేషన్‌లో కీలకంగా మారింది.

# చైనాపై అమెరికా 'డబుల్' ఎఫెక్ట్



మొదటిపేజీ తరువాయి

చైనా ఉత్పత్తులపై విధించిన సుంకాలను రెట్టింపు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులపై సంతకాలు చేశారు. అటు కెనడా, మెక్సికో పైనా సుంకాలు అమల్లోకి వస్తున్నట్లు తెలిపారు.సుంకాల విషయంలో చైనాకు గట్టి షాకిచ్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.ఇప్పటికే ఆ దేశ ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు విధించగా.. తాజాగా దాన్ని 20శాతానికి పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అధ్యక్షుడు తెలిపారు. అందుకే, ఆ దేశంపై టారిఫ్‌లను రెట్టింపు చేస్తున్నట్లు వెల్లడించారు.

**కెనడా, మెక్సికోకు లభించని ఊరట..**

మరోవైపు.. కెనడా మెక్సికో దిగుమతులపై 25శాతం సుంకాల విషయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ వెల్లడించారు. మార్చి 4 (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి అవి యథావిధిగా అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారంలోకి రాగానే.. మిత్ర దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనా పైనా సుంకాల కొరడా ఝుళిపించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 4వ తేదీ నుంచే ఇవి అమల్లోకి వస్తాయని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, కెనడా ప్రధాని ట్రూడో అమెరికా అధ్యక్షుడితో ఫోన్‌లో చర్చలు జరిపారు. సరిహద్దు భద్రతకు సైన్యాన్ని మోహరిస్తామని, వ్యవస్థీకృత నేరాలు, మనీలాండరింగ్, ఫెంటనిల్‌పై పోరాటానికి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. దీంతో సుంకాల అమలును నెల రోజుల పాటు వాయిదా వేసేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు.ఆ గడువు నేటితో ముగియడంతో మెక్సికో, కెనడాపై సుంకాలు అమల్లోకి వస్తాయని అధ్యక్షుడు వెల్లడించారు. ఇక, ఆ దేశాలకు ఎలాంటి అవకాశాలు మిగిలి లేవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అయితే, చైనాపై మాత్రం గత నెల నుంచే సుంకాలు అమల్లోకి రాగా.. తాజాగా వాటిని రెట్టింపు చేశారు.

**ఉక్రెయిన్‌కు షాక్.. అమెరికా మిలిటరీ సాయం నిలిపివేత**

కెనడా నుంచి దిగుమతి చేసుకునే పలు ఉత్పత్తులపై 25శాతం, చమురు, సహజవాయువు, విద్యుత్తుపై మాత్రం 10% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. దీనికి ప్రతిగా ట్రూడో కూడా అగ్రరాజ్యంపై సుంకాలు విధించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇవి కూడా మంగళవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు తెలిపారు.

**మార్కెట్లపై దెబ్బ..**

ట్రంప్ సుంకాల దెబ్బకు అమెరికా మార్కెట్లు కుదలేయ్యాయి. సోమవారం (అమెరికా కాలమానం ప్రకారం) నాటి ట్రేడింగ్‌లో సూచీలు పతనమయ్యాయి. డోజోన్స్ 1.48శాతం, ఎస్అండ్‌పీ సూచీ 1.76శాతం, నాస్‌డాక్ 2.64శాతం కుంగాయి. ఈ ప్రభావం ఆసియా-పసిఫిక్, ఆస్ట్రేలియా మార్కెట్లపైనా పడింది. టోక్యో, హాంకాంగ్, సిడ్నీ సూచీలు నష్టాలతో ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ 2.43శాతం మేర నష్టాల్లో ఉంది.

# తిరుమల కాలినడక మార్గంలో వచ్చే భక్తులకు .. టీటీడీ కీలక ఆదేశాలు..!

మొదటిపేజీ తరువాయి



దేవదేవుడు తిరుమలతిరుపతి కాలినడక మార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ భారీ అలర్ట్‌ను జారీ చేసింది .. ఈ మధ్యకాలంలో ఎప్పుడు చిరుతల సంచారంతో టీటీడీ అప్రమత్తంగా మారింది ఇక ఇప్పుడు తాజాగా నడక మార్గంలో గాలిగోపురం వద్ద తెల్లవారుజామున చిరుత సంచారం సీసీ కెమెరాలు రికార్డు అయింది .. రాత్రి సమయంలో జూ పార్క్ మార్గంలో కూడా చిరుత సంచరించి .. ఆ తర్వాత మెట్లు మార్గంలో కూడా కనిపించడంతో తాజాగా అధికారులు వెంటనే టీటీడీ అధికారులకు సమాచారం ఇచ్చారు .. ఇక దీంతో టీటీడీ భక్తులకు కీలక సూచనలు కూడా జారీ చేసింది.తిరుమలనడగ మార్గంలో వచ్చే భక్తులను అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సూచిస్తుంది .. గత సోమవారం రాత్రి తిరుపతిలోనే జూ పార్క్ మార్గంలో చిరుత వెళ్లినట్లు గుర్తించారు .. అలాగే సోమవారం అర్ధరాత్రి అలిపిరి కాలిబాట మార్గంలో గాలిగోపురం వద్ద కూడా చిరుత సంచరించినట్లు సీసీ కెమెరాల్లో కనిపించడంతో .. వెంటనే అక్కడ ఉన్న స్థానిక దుకాణదారులు అటవీ శాఖ అధికారులు గుర్తించారు .. వెంటనే టిటిడి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు .. అయితే ఈ రెండు ప్రాంతాల్లో గుర్తించిన చిరుతలు ఒకటేనా.. లేక వేరు వేరు అన్నది అధికారులు గుర్తించే పనిలో ఉన్నారు .. అలాగే కాలినడక మార్గంలో గతంలో కూడా ఒక బాలుడు, బాలిక చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోవడం తో అప్పటి నుంచి టీటీడీచిరుత ల సంచారంపై ప్రత్యేక చర్యలు కూడా తీసుకుంటుంది.ఇక ఇప్పుడు చిరుత సంచారం తో టీటీడీ భక్తులను అప్రమత్తం చేసింది .. మధ్యాహ్నం రెండు గంటల వరకు 12 ఏళ్ల లోపు పిల్లలను నడక మార్గంలో అనుమతించాలని నిర్ణయం తీసుకుంది .. మధ్యాహ్నం తర్వాత భక్తులు గుంపులుగా నడక మార్గంలో వెళ్లాలని కూడా స్పష్టం చేసింది .. అలాగే తిరుమల ఘాట్ రోడ్లో వన్య మృగాలు కదలికలు కూడా గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు .. అలాగే ప్రత్యేకంగా వీటి కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నారు .. అలాగే శ్రీవారి మెట్టుమార్గం, అలిపిరి కాలిబాట , ఘాట్ రోడ్డులో చిరుత పులి సంచారం ప్రజెంట్ కలవరపెడుతుంది . టిటిడి మాత్రం భక్తులకు ఎలాంటి ఆందోళనవసరం లేదని .. అన్ని చర్యలు తీసుకుంటున్నామని వారికి భరోసా ఇస్తుంది .. అలాగే టీటీడీ సూచనలు మాత్రం , అమలు చేయాలని భావిస్తుంది.

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో మరోసారి రేవంత్ భేటీ



మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సమావేశమయ్యారు. 2024 25 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ. 1, 468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343. 27 కోట్లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

ఇక సీఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కేంద్రమంత్రిని రేవంత్ కోరారు. సీఎం రేవంత్ వెంట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రులను కలుస్తూ తెలంగాణకు సంబంధించిన సమస్యలను విన్నవిస్తున్నారు. తమ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కేంద్ర మంత్రులకు విన్నవిస్తున్నారు.

**నిన్న సీఆర్ పాటిల్‌తో భేటీ..**

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న(సోమవారం) భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం వెంట తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం, భీమా ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ స్టేజి - 2కు సంబంధించి భూసేకరణ, వివాదాలు 18,189 కోట్ల రూపాయల పెండింగ్ పనులు గురించి రేవంత్ చర్చించినట్లు తెలుస్తోంది.ప్రధానంగా కృష్ణా జలాల అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి వివరించారు. దీనిపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఏపీ అన్యాయంగా తరలించుకుపోతోందని, ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశం అనంతరం పేర్కొన్నారు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు.


# కృష్ణా జలాల్లో తెలంగాణకు 70% వాటా!

మొదటిపేజీ తరువాయి

జరగకుండా చూడటంతోపాటు కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయండి. అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని మేమే భరిస్తాం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతులివ్వలేదు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్‌భద్రకు మాత్రం అనుమతులిచ్చారు" అని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఉమ్మడి రాష్ట్ర పునర్విభజన చట్టానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జలశక్తి మంత్రి పాటిల్‌కు రేవంత్‌రెడ్డి ఫిర్యాదుచేశారు. ఈ పథకానికి ఏపీ ప్రభుత్వం... కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదని తెలిపారు. ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న ఎపెక్స్ కౌనిల్స్‌లోనూ ఎటువంటి చర్చ జరగలేదని తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడికుంట వాగు, చనాఖా కోర్ట బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం(ఏఐబీపీ) కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని విన్నవించారు. మౌలిక వసతుల అభివృద్ధి కింద తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు 50 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని కోరారు.సమావేశానంతరం విలేకర్లతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు, వాటికి నీటి కేటాయింపులు, వినియోగంలో సమస్యలపైనే కేంద్రమంత్రితో చర్చించామన్నారు. గోదావరి-మూసీ అనుసంధానంపై ఇటీవలే ప్రధానికి వివరించామని, దానిపై నివేదిక అడిగినప్పుడు తప్పకుండా అందిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జలశక్తి మంత్రికి ఎస్ఎల్‌బీసీ ప్రమాదం గురించి వివరించామన్నారు. సముద్రంలో కలుస్తున్న గోదావరి నీటిని ఉపయోగించుకొనేందుకు చేపడుతున్న 'బనకచర్ల'పై తెలంగాణకు అభ్యంతరాలు అవసరం లేదని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను విలేకరులు ప్రస్తావించగా రేవంత్ స్పందిస్తూ... "మేం గోదావరి నికర జలాల ఆధారంగా నిర్మిస్తున్న సమ్మక్క-సారక్క, సీతారామ, ఇతర ప్రాజెక్టులకు ఇప్పటివరకు కేటాయింపులే జరగలేదు. సముద్రంలో కలిసే గోదావరి నీటిని వాడుకోవడానికే ప్రాజెక్టులు కడుతున్నామంటున్న ఆంధ్రప్రదేశ్... తెలంగాణ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం పెడుతోంది? లేదా? అన్నది తేలుతుంది. అనంతరమే ఏపీ చేపడుతున్న ఇతర ప్రాజెక్టులకు అనుమతివ్వాలి. మరోవైపు... మేం చేపట్టిన సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ నుంచి తుది అనుమతులు రాలేదు. వాటి విషయంలో ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం పెట్టింది. దానివల్లే మేం పదేపదే సీడబ్ల్యూసీ వద్దకు వచ్చి వాటిపై విన్నవించాల్సి వస్తోంది.గోదావరి వరద జలాలను బనకచర్ల ద్వారా కృష్ణాబేసిన్‌కు తరలిస్తామంటున్న ఆంధ్రప్రదేశ్ మా నికరజలాల ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం పెడుతోంది? మా ప్రాజెక్టులు పూర్తయి, ఆయకట్టు స్థిరీకరణ జరగకముందే ఆంధ్రప్రదేశ్ టెయిల్‌ఎండ్‌లో వరద జలాల ఆధారంగా కట్టుకున్న ప్రాజెక్టులకు ఆయకట్టు స్థిరీకరణ జరిగితే నీటికేటాయింపుల సందర్భం వచ్చినప్పుడు పూర్తయిన ప్రాజెక్టుల ఆయకట్టుకే తొలుత కేటాయింపులు జరుపుతామంటారు. అందుకే గోదావరిపై వరదజలాల లెక్క తేలిన తర్వాత... వారు ఏం నిర్మిస్తున్నారన్న దానిపై ఏపీ డీపీఆర్ ఇస్తే జీఆర్ఎంబీలో చర్చించి వాటిపై అభ్యంతరం ఉందా? లేదా? అన్నది చెబుతాం. మేం శాశ్వతంగా నికరజలాలపై కడుతున్న ప్రాజెక్టులపై అభ్యంతరం వ్యక్తంచేస్తున్న ఆంధ్రప్రదేశ్ తొలుత వాటిని ఉపసంహరించుకోవాలి. ఎన్డీయేలో వాళ్లు భాగస్వాములుగా ఉన్నందున మా ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇప్పించేందుకు సహకరించాలి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 05 - 03 - 2025

# కొండ పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎంపీ రఘునందన్ రావు




**తెలంగాణ సేన న్యూస్ :** జగదేవపూర్ మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ దేవాలయంను హర్యానా గవర్నర్ దత్తాత్రేయ మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం తెలిపారు. కొండపోచమ్మ తల్లికి బోనం నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గవర్నర్ దత్తాత్రేయను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బుద్ధ మహేందర్ గవర్నర్ ను జిలేబితో తులాభారం నిర్వహించి ఆకట్టుకున్నారు. అనంతరం, బీజేపీ సీనియర్ నాయకుడు కప్పర ప్రసాద్ రావు,కురుమ సంఘం ఆధ్వర్యంలో బండారు దత్తాత్రేయ కు,ఎంపీ రఘునందన్ రావుకు ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ,ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కొండ పోచమ్మ అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరిశంకర్ వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు ఐలయ్య సాయిరెడ్డి రామిరెడ్డి నాయకులు కృష్ణమూర్తి రాములు శ్రీధర్, బాలరాజు, కొంపెల్లి కృష్ణ, గుర్రం శ్రీధర్,గణేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వి6 రిపోర్టర్ కుంచం రమేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

**రమేష్ కుటుంబానికి అండగా ఉంటాం**



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతు ఈ రోజు తుది శ్వాస విడిచిన రిపోర్టర్ కుంచం రమేష్, ఆయన మృతి తీరని లోటని ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతూ ప్రజల పక్షాన నిలిచారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని, తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ రమేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి వర్యులు సీతక్క ప్రార్థించారు. కాగా పలు నాయకులు, ప్రజా సంఘాలు, కార్యకర్తలు నీరాజనాలు పలికారు.

# విద్యుత్ అధికారుల పొలంబాట - జనగాం నరేష్



**కొత్తగూడ తెలంగాణ సేన :** రైతులకు మెరుగైన , ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలం బాట" అని మహబూబాబాద్ సర్కిల్ సూపెరిం టెండింగ్ ఇంజనీర్ జె .నరేష్ తెలిపారు.మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 185 పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో 1565 వంగిన స్థంబాలు, 2522 లూజ్ లైన్లు , 2685 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

# చినరావిగూడెం పంపు హౌస్‌ని సందర్శించిన ఎమ్మెల్యే



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం పంపు హౌస్ సందర్శించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం అనంతరం పంపు హౌస్ లోని గోదావరి నీటిని వెలికి తీసే పెద్ద మోటర్లను పరిశీలించారు.ఎప్పటికప్పుడు మోటార్లను మెయింటినెన్స్ చేయాలని అవసరమైతే స్పేర్ మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలని, రాబోయే ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. మున్సిపాలిటీ ఏరియాలలో ఎటువంటి నీటి కొరత రాకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గారు,మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నఖీలి విత్తనాలతో పరేషాన్ వేల ఎకరాలు మొక్క జొన్న పంట నష్టం

**లబో దిబో మంటున్నా రైతులు**

**ప్రభుత్వం పంటల పై స్పందించాలని రైతుల ఆవేదన**



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా వాజేడు మండలం లోని కొంత మంది రైతులు మొక్కజొన్న పంట కోసం వేల ఎకరాలు సాగు చేసిన రైతులకు అధిక దిగుబడి ఆశ చూపి నకిలీ విత్తనాలు కొనుమని అంటగట్టి సిజంట, హైటెక్ కంపెనీలు పంట సాగు కోసం లక్షల పెట్టబడులు తెచ్చి పంట సాగు చేస్తే చేతికి వచ్చేసరికి ఒక్క కంకి కూడా మొలవలేదని రైతులు మొరపెట్టుకున్నారు. ఇదిలా ఉండగా పట్నం నుండి కొత్త విత్తనాలు వచ్చాయని ఒక్క సారి సాగు చేస్తే మీకు తిరిగే ఉండదని కంపెనీ దారులు మాయ మాటలు చెప్పి ఎందుకు పనికి రాని నఖీలి విత్తనాలు మాకు అంట గట్టరన్నారు. కాగా కన్నాయిగూడెం ,వాజేడు ,వెంకటాపురం మండలాల్లో వెయ్యి ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం వాటిలిందని వాపోయారు. మార్కెట్ లోకి విచ్చల విడిగా వస్తున్న నకిలీ విత్తనాల కంపనీలపై చర్యలు తీసుకోకపోవడం వ్యవసాయాధికారులు పై రైతుల విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కాగా రైతులు అరుగాలం శ్రమించి పంట పొలాన్ని కంటి రెప్పలా కాపాడు కుంటే చివరకు మాకు మిగిలేది ఆత్మహత్యలే శరణ్యం మంటున్నా రైతులు. నకిలీ విత్తనాల యాజమాన్యం పై తగు చర్యలు తీసుకొని, మమ్మల్ని ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న బండారు శ్రీకాంత్ రావ్



**తెలంగాణ సేన న్యూస్ :** ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో జరిగిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, కార్యదర్శి నాయిని యాదగిరి,ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు అధ్యక్షత వహించగా, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్ మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండ సురేఖ ,మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమ వల్లనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో టీ పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. కార్యకర్తలను గౌరవించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని, వారు చేసే కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి కోల్పోయిన ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి

- తెలంగాణ కళాకారుల వేదిక(టికెవి) రాష్ట్ర కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగిన కవులు, కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్.
- ముఖ్య అతిథిగా హాజరైన శ్రమశక్తి అవార్డు గ్రహీత మరియు టికెవి వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల అయిలన్న
- కళాకారుల సంక్షేమంకోసం న్యాయమైన, సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సాంస్కృతిక సాంప్రదాయాన్ని చాటిచెప్పి, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ ఉద్యమ కవులు, కళాకారుల వృత్తులు దెబ్బతిని ఉపాధి కోల్పోయిన వారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కవులు, కళారులను అన్నిరకాలుగా ఆదుకోవాలని తెలంగాణ కళాకారుల వేదిక(టికెవి) వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత కామల్ల అయిలన్న డిమాండ్ చేశారు. 2025, మార్చి-04, మంగళవారం రోజు, బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సోయబ్ హాల్ లో కవులు-కళాకారుల విస్తృత రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం టికెవి రాష్ట్ర కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగింది.బండి యాదగిరి నుండి బైరాగి దాకా తెలంగాణ సామాజిక సాంస్కృతిక రాజకీయ అస్తిత్వాన్ని ముందువరుసలో నిలబడి, ఉద్యమ జెండనే తెలంగాణ ఎజెండా గా ఎత్తిపట్టింది తెలంగాణ కళాకారులేనని అయిలన్న స్పష్టం చేశారు.ప్రజల ఆవేదనను తమ గుండెల్లో నింపుకొని, ప్రపంచానికి పాటై నాట్యమై తెలంగాణ గుండె గొంతుకైన తెలంగాణ కళాకారులు మానవీయ సమాజానికి ప్రజాస్వామిక పరిణామక్రమానికి వారధులని ప్రకటించారు. నాటి సాయుధ పోరాటకాలం నుంచీ నేటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాగిన ప్రజాస్వామిక పార్లమెంటు పంథా మలి దశ పోరాటం దాకా, తెలంగాణ కళాకారుల త్యాగాలు అనన్య సామాన్యమై స్వరాష్ట్రమై కండ్ల ముందు నిలిచిందని గుర్తు చేశారు. ఇటువంటి చారిత్రక మలుపులో కుదురుకుంటున్న పదేండ్ల తెలంగాణ స్వరాష్ట్రంలో మా బతుకులు కూడా కుదురుకోవాలని తెలంగాణ కళాకారులు ఆశపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ జర్నలిస్టులు తదితర ఉద్యమ సహచర వృత్తి సంఘాలు ఆలోచన చేసినట్టే, తెలంగాణ కుదురుకున్న దాకా ఓపికబడుదాం అని పదేండ్లు కళాకారులు కూడా ఓపిక పట్టారని వెల్లడించారు."కుండల బువ్వ వుడికింది.. పదేండ్ల సమయంలో వుమ్మగిల్లింది కూడా" అని మరి ఇప్పటికైనా మా కంచంలో నాలుగు మెతుకులు వేయండి, మా బతుకుల గురించి ఆలోచన చేయండి అని రాష్ట్ర పాలకులకు విజ్ఞప్తి చేశారు. టికెవి వేదిక ద్వారా ప్రశ్నించేందుకు, డిమాండ్ చేసేందుకు 2019 పైలం సంతోష్ ప్రోత్సాహంతో ఏర్పడిన వేదిక నేటి కవులు, కళాకారుల పక్షాన దృఢంగా నిలబడి పోరాడుతుందన్ని అయిలన్న స్పష్టం చేశారు.అరవై యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిజం చేయడంలో ముందంజలో వున్న తెలంగాణ కళాకారులు, కవుల హక్కులను రక్షించుకునేందుకు, వారి కుటుంబాల సంక్షేమాన్ని కాపాడెందుంకే తెలంగాణ కళాకారుల వేదిక ద్వారా సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు.తెలంగాణ ఏర్పడిన వెంటనే ఏర్పడిన తొలి రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని, ఆ ప్రభుత్వం ఇచ్చిన సాంస్కృతిక సారథి ఉద్యోగాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నందుకు వారిద్దరినీ అభినందిస్తూనే ఉద్యోగుల సంఖ్యను మరింతగా పెంచాలని పెంచాల్సిన అవసరం గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిన మాట వాస్తవమే అయినా, మొత్తంగా తెలంగాణ కోసం పోరాడిన కళాకారులను పోల్చి చూస్తే, ఆ సాయం యే మూలకు సరిపోదని అన్నారు.ఇంకా చెప్పాలంటే కేవలం ఉద్యోగాలిచ్చి చేతులు దులుపుకోవడం అంటేనే తెలంగాణ కళాకారులకు అన్యాయం చేసినట్టేనని అన్నారు. అందుకే కళాకారుల సంక్షేమం కోసం, తమ న్యాయ సమ్మతమైన హక్కుల సాధనకు తెలంగాణ కళాకారుల వేదిక పోరాడుతుందని ప్రకటించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ కింది డిమాండ్ల ను పరిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. తెలంగాణ సాహిత్య సాంస్కృతిక రంగాల్లో సబ్బండ కులాల సామజిక సాంస్కృతిక జీవనాన్ని ప్రతిబింబించే దిశగా తెలంగాణ సాంస్కృతిక పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని,కళాకారుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కనీసం రూ. 1000 కోట్లు కేటాయించాలని,55 సంవత్సరాలు నిండిన వృద్ధ కళాకారులకు ఆర్థిక భరోసాగా నెలకు 5,000/- రూపాయల పెన్షన్ ఇవ్వాలని,తెలంగాణ వృత్తి కళాకారులను ఉద్యమ కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులను జారీ చేయాలని, గుర్తించిన ప్రతి కళాకారుని కుటుంబానికీ ఆరోగ్య భద్రతను అందించాలని, ఆరోగ్య భద్రత కార్డులను జారీ చేసిన వారి కుటుంబాలకు హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్డులను అందించాలని, వీరికి ఈ. ఎస్. ఐ. సౌకర్యం తో పాటు, నిమ్స్ సహా అన్ని కార్పోరేట్ దవాకాన్లల్లో ఉచిత వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని,దప్రమాదవశాత్తు మరణించిన వారికి 10లక్షలు, సాధారణ మరణం చెందిన వారికి 5 లక్షలు రూపాయలు ఎక్షగ్రెషియా అందించాలని,ప్రభుత్వ ఉద్యోగాలల్లో కళాకారులకు ప్రత్యేక రిజర్వేషన్లను అమలు పరచాలని, ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ అభివృద్ధి ప్రచార కార్యక్రమాల్లో తెలంగాణ కళాకారులకు రిజర్వేషన్ల కోటలో బాగంగా ఆకాశాలు కల్పించాలని,ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలలో అన్ని రంగాల కళాకారులకు అవకాశం ఇచ్చి, తగిన గౌరవ పారితోషకాన్ని అందించాలని, డి.పి.ఆర్.ఓ. నుండి నెలకు కనీసం కళాకారులకు 15రోజులు కచ్చితంగా కార్యక్రమలు ఉండేలా చూడాలని,సాంస్కృతిక సారధి కళాకారులకు చట్ట బదత్త కల్పించి, రాష్ట్ర స్థాయి, జిల్లాల స్థాయి, మండలాల వారీగా సాంస్కృతిక సారధుల నియామకం చేసి, ఉద్యోగాల సంఖ్యను 5 వేలకు పెంచాలని, సాంస్కృతిక విధానంలో భాగంగా సినిమా తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలముందుకు ప్రదర్శితమయ్యే ఆడియో విజువల్ విభాగాల్లో తమ సృజనను చాటుకునేందుకు తెలంగాణ కళాకారులకు ప్రత్యేక శిక్షణను అందించి, ఆ దిశగా కాలేజీలను కల్చరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, సినిమా రంగంలోని కళాకారులకి గద్దర్ పేరిట ఇచ్చే అవార్డుకు చట్టబద్ధత కల్పించాలని, సినిమాలకు ఇచ్చినట్టే, బెస్ట్ డాకుమెంటరీల నాటకాలకు తదితర తెలంగాణ ప్రజా కళాకారులు చేసే ప్రదర్శనలను గుర్తించి, వాటికి కూడా గద్దర్ అవార్డులను అందించాలనే తధితర డిమాండ్లను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈపై కార్యక్రమంలో నలిగంటి శరత్, స్కైలాబ్, భూపతి, రత్నం, తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, సూర వెంకటయ్య, షేక్ షావలి, ఎర్రమల్లె, సిహెచ్ సాయి కిరణ్, పూలమ్మ, రమా, శ్రావణి, ఆర్. రజిత, ఎం.బాగ్య, జె.సుజాత, వై.రాము, శ్రీనివాస్, సోమశేఖర్, గంగరాజు, మురళీదర్ దేశిపాండే, వెంకటాచారి, అంజినేయులు, ప్రకాష్, రషీద్, కే రాజేంద్రప్రసాద్, కెసిఎస్ ప్రసాద్ తదితర కవులు, కళాకారులు, రచయితలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో పాల్గొనమాసం పూజలు



**తెలంగాణ సేన న్యూస్ :** ఫాల్గుణ మాసం ప్రథమ మంగళవారం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం ( కైలాస పురం ) లో మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి భిక్షపతి గుప్త, ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీచేశారు ఈ కార్యక్రమంలో కాచారం తాజా మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, సిద్దిపేట వాసవి భవన్ అధ్యక్షులు అయిత బాలరాజు గుప్త,గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, వాసవి క్లబ్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం గుప్త, వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు ఉమేష్ గుప్త, మాసాయిపేట్ మాజీ సర్పంచ్ గొట్టిపర్తి బాలరాజు గౌడ్, గురు స్వామి, నర్సంపేట కొండల్ రెడ్డి, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ప్రచార కార్యదర్శి ఉప్పల రాజు గుప్త,పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రిశక్తి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు




**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి దేవాలయం, శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్నాయి, ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి ఆలయం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ముక్తిని పొందగలరని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కదుల్లా దేవేందర్, కోశాధికారి శ్రీరామ్ కృష్ణ , ప్రధాన కార్యదర్శి కదుల్లా ఎల్లేషం, సంయుక్త కార్యదర్శి ఎల్లా శ్రీనివాస్, కార్యదర్శి బెదర మైన మల్లేశం, మాజీ ఎంపీటీసీ పుదారి రాజలింగం ముదిరాజ్, ఎల్లా మల్లేశం, కాటు కళ్యాణ్, కాటు చిన్న రాజు, కాటు ప్రవీణ్, కదుల్లా నరేష్, పుదరి ప్రవీణ్, కదుల్లా అశోక్ గడ్డం విష్ణు, కాదుల్లా భిక్షపతి, రొట్టెల రవీందర్ ప్రేజ్ఞాపూర్ తిమ్మక్ పల్లి ముదిరాజ్ సంఘ కార్య వర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన మాజీ సర్పంచ్ రజిత రమేష్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ దేవాలయాన్ని మంగళవారం దర్శించుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మెదక్ ఎంపీ రఘునందన్ రావు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్, కొండపోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలని,కేంద్ర ప్రభుత్వం నుండి కొండపోచమ్మ దేవాలయానికి ప్రత్యేక నిధులు వచ్చే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో గవర్నర్ బండారు దత్తాత్రేయకు తులాభారం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం శ్రీ కొండపోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఈ సందర్భంగా జగదేవపూర్ మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గవర్నర్ దత్తాత్రేయకు జిలేబి తో తులాభారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, బిజెపి నేతలు బైరి శంకర్,ఐలయ్య, బుద్ధ మహేందర్, సుంకు కుమార్,బాలరాజు,శ్రీధర్,గణేష్,కృష్ణ, కృష్ణమూర్తి,రాములు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలం సమస్యలపై ఎంపీ నగేష్ వినతి పత్రం అందజేత



**మంచిర్యాల, తెలంగాణ సేన న్యూస్ :** జన్నారం మండలం అభివృద్ధి కమిటీ కార్యవర్గం తరపున కన్వీనర్ శ్రీరాముల కొండయ్య గారు కన్వీనర్లు ఆడేపు లక్ష్మీనారాయణ కోడూరి చంద్రయ్య ఐలవేణి రవి ఎంబడి సత్తన్న గారు బైరి తిరుపతి గారు తదితరులు నేడు 4 మార్చి 2025న ఉదయం జన్నారం నుండి 100 కిలోమీటర్ల దూరంలో గల ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లి గౌరవనీయులు ఎంపీ శ్రీ గడం నగేష్ గారి స్వగృహంలో కలిసి జన్నారం మండలం సమస్యలలో ముఖ్యమైనవిగా జన్నారం మండల కేంద్రంలో నవోదయ పాఠశాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయాలని జన్నారం పోలీస్ స్టేషన్ నుండి తపాలాపూర్ వరకు అడవి ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మించాలని 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సెంట్రల్ లైటింగ్ డివైడర్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగినది.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం క్యాన్సర్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోండి




**అమరావతి, తెలంగాణ సేన న్యూస్ :** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటారు.క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి మరియు దాని నివారణ, ముందస్తు గుర్తింపు మరియు చికిత్సను ప్రోత్సహించడానికి యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ నేతృత్వంలోని ప్రపంచవ్యాప్త చొరవ ఇది. ప్రపంచవ్యాప్త క్యాన్సర్ ప్రభావాన్ని తగ్గించడానికి, లక్షలాది మంది ప్రాణాలను కాపాడటానికి అవసరమైన సమిష్టి కృషిని గుర్తు చేస్తుంది. ఈ ముఖ్యమైన దినోత్సవాన్ని పురస్కరించుకుని,ల్యాబ్స్ ఇండియా వారి వంశపారంపర్య క్యాన్సర్ జన్యు పరీక్షలపై ప్రత్యేకమైన 30% తగ్గింపును అందిస్తోంది , వ్యక్తులు వారి జన్యుపరమైన ప్రమాదాలను అర్థం చేసుకోవడానికి మరియు ముందస్తు గుర్తింపు మరియు నివారణ వైపు చురుకైన చర్యలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది.క్యాన్సర్ మరియు దాని లక్షణాలను అర్థం చేసుకోవడం క్యాన్సర్ అనేది శరీరంలోని అసాధారణ కణాల అనియంత్రిత పెరుగుదల వల్ల కలిగే వ్యాధి. ఇది దాదాపు ఏ అవయవం లేదా కణజాలంలోనైనా అభివృద్ధి చెందుతుంది మరియు దాని లక్షణాలు తరచుగా క్యాన్సర్ రకం మరియు దశపై ఆధారపడి ఉంటాయి. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం చికిత్స ఫలితాలలో గణనీయమైన తేడాను కలిగిస్తుంది.క్యాన్సర్ యొక్క సాధారణ లక్షణాలు వివరించలేని బరువు తగ్గడం : ప్రయత్నించకుండానే బరువు తగ్గడం కడుపు, ఊపిరితిత్తులు లేదా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వంటి క్యాన్సర్లకు ముందస్తు సంకేతం కావచ్చు. నిరంతర అలసట : విశ్రాంతి తీసుకున్నా మెరుగుపడని తీవ్ర అలసట లుకేమియా లేదా పెద్దప్రేగు క్యాన్సర్ వంటి క్యాన్సర్లను సూచిస్తుంది.

## జలాల్‌పురం చెరువుకట్టపై బారికేడ్లు ఏర్పాటు

భూదాన్‌పోచంపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పురం చెరువు కట్టపై రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం బారికేడ్లు ఏర్పాటు చేశారు. గడిచిన పదిహేను రోజుల్లో రెండు కార్లు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. వరుస ప్రమాదాలు జరుగుతుండటంతో రక్షణ చర్యలు చేపట్టడం లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో 'అసలే ఇరుకు.. ఆపై మలుపు' అనే శీర్షికన ఈనెల 22న సాక్షి మెయిన్‌లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదాలు నివారించడానికి పోలీసులు చెరువు కట్టపై 11 భారీ బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### మైనర్ డ్రైవింగ్.. తల్లికి శిక్ష

సిరిసిల్ల క్రైం: బాలుడు వాహనం నడుపుతూ ఒకరి మరణానికి కారణమైన కేసులో.. అతని తల్లిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనపై డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం అందించిన వివరాలివి. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ఈ నెల 18న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. రుద్రంగి మండలానికి చెందిన గడ్డం లక్ష్మి.. మైనర్ అయినప్పటికీ తన కొడుక్కి వాహనం ఇవ్వడం వల్ల ప్రమాదం జరిగింది. ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కంటే రాములు (72) తీవ్రగాయాలతో మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. మైనర్‌కు బైక్ ఇచ్చిన తల్లిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే.. పెద్దలు జైలుకు వెళ్లాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు.

## సినీ ప్రముఖుల భేటీపై దిల్ రాజు ప్రకటన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిసెంబర్ 26న చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులతో పాటు కలవబోతున్నట్లు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత చిత్రపరిశ్రమలో తీవ్ర అలజడి నెలకొంది. అయితే, సంక్రాంతికి భారీ బడ్జెట్ సినిమాలు వస్తున్న నేపథ్యంలో సీఎంతో చిత్ర పరిశ్రమ ప్రముఖులు కలవనున్నారు. సంధ్య థియేటర్ ఘటనతో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచడం వంటివి ఉండవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులు ఇదే అంశం గురించి ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు గురువారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చిత్ర పరిశ్రమలోని ప్రముఖులతో పాటు తాను కూడా కలవనున్నట్లు దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా.. ఇండస్ట్రీ, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు. సంక్రాంతి రేసులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం వంటి భారీ సినిమాలు ఉన్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు చలి, గట్టి వానలే


విశాఖ/హైదరాబాద్: బంగాళాఖాతంలో తీవ్ర అల్ప పీడనం కొనసాగుతోంది. దీంతో ప్రభావంతో తీరం వెంబడి తీవ్రమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. ఇక, అల్ప పీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఏపీలో మూడు రోజుల పాటు విస్తరంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అల్ప పీడనం ప్రభావం అధికంగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో, పలు జిల్లాలో వర్షాలకు అవకాశం ఉంది. ఇదే సమయంలో దక్షిణ కోస్తా మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని ఐఎండీ హెచ్చరించింది. ఇక, అల్ప పీడనం కారణంగా తీరం వెంబడి ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇక, తెలంగాణపై కూడా అల్పపీడన ప్రభావం చూపుతోంది. దీంతో, వచ్చే రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో 2,3 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నట్టు స్పష్టం చేసింది. తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణా వైపు శీతలు గాలులు వీస్తున్నాయని ఐఎండీ పేర్కొంది. దీంతో, చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## నీట్ పీజీ అడ్మిషన్లలో జాప్యం..ఆందోళనలో విద్యార్థులు

**జీవోలు 148, 149ను రద్దు చేస్తూ**

**హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ప్రభుత్వం**

**జనవరి 7న సుప్రీంలో విచారణ**



**ఇప్పటికీ మెరిట్ లిస్ట్, ర్యాంకు కార్డులను ఇవ్వని కాళోజీ వర్సిటీ**

**కౌన్సెలింగ్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల విజ్ఞప్తి**

హైదరాబాద్: ఇప్పటికే ఆలస్యమైన నీట్-పీజీ ప్రవేశాల అంశం సుప్రీంకోర్టు ముందుకెళ్లడంతో తెలంగాణ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ స్థానికత అంశంపై జీవోలు 148, 149ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు హైకోర్టుకు వెళ్లడంతో నవంబర్‌లో మొదలు కావాల్సిన పీజీ కౌన్సెలింగ్ ఆల స్యమైంది. ఇటీవల హైకోర్టు ఆ జీవోలను రద్దు చేస్తూ తీర్పు వెలువరించడంతో సర్కా ర్ సుప్రీంకోర్టు తలుపుతట్టింది. తెలంగాణలోని పీజీ సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కాలని, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించాలని కోరింది. ఇది సుప్రీంకోర్టులో జనవరి 7న విచారణకు రానుంది. సుప్రీం విచారణ ముగిస్తే గానీ తెలంగాణ విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలయ్యేలా లేదు. ఇప్పటికే అఖిల భారత కోటా (ఏఐక్యూ) కింద మొదటి రౌండ్ ప్రవేశాల ప్రక్రియ పూర్తికాగా, రెండో రౌండ్ రిజిగ్నేషన్ పీరియడ్ ఈనెల 26తో ముగియనుంది. ఆ తరువాత మూడో రౌండ్ ఓపెన్ అవుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి పీజీ ప్రవేశ పరీక్ష రాసిన సుమారు 8 వేల మంది విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది.

### ఫిబ్రవరి 5లోగా పూర్తికావాల్సిన ప్రక్రియ

నీట్ పీజీ ప్రవేశాలకు సంబంధించి అన్ని రకాల ప్రవేశాలను ఫిబ్రవరి 5లోగా పూర్తి చేయాలనేది నిబంధన. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ప్రవేశాల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఒకవేళ జనవరి 7న సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే... అప్పటి నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించినా ఫిబ్రవరి 5లోగా పూర్తి చేయడం సాధ్యంకాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రవేశాలకు సంబంధించి మొత్తం నాలుగు రౌండ్స్ ఉంటాయి. కన్వీనర్ కోటా, యాజమాన్య కోటా, ఎన్ఆర్ఐ (సీ కేటగిరి) కోటాతోపాటు స్ట్రే వెకెన్సీ ఉంటుంది. ఒక్కో విడతకు కనీసం వారం రోజుల సమయమివ్వాలి. ఎందుకంటే విద్యార్థికి సీటు కేటాయించిన తర్వాత వారు జాయిన్ అయ్యేవరకు ఆగాలి. అనంతరం మరోవిడత కౌన్సెలింగ్ చేపట్టాలి. ఇలా తక్కువ సమయంలోనే అన్ని రకాల కౌన్సెలింగ్‌లను ఎలా చేపడతారని మెడికోలు ప్రశ్నిస్తున్నారు. కానీ ఇప్పటివరకు వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పీజీ విద్యార్థులకు సంబంధించిన ర్యాంకు కార్డులను గానీ, జాతీయస్థాయి మెరిట్ కార్డులను గానీ విడుదల చేయలేదు. దీంతో ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ సీటు కోసం ఎదురు చూస్తున్న మెడికల్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

### అఖిల భారత కోటాలో సగం సీట్లు భర్తీ

రాష్ట్రంలో 2,886 మెడికల్ పీజీ సీట్లున్నాయి. వీటిలో 1,300 సీట్లు ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నాయి. వీటిల్లోని 50 శాతం సీట్లు ఆలిండియా కోటాకు వెళ్తాయి. మన రాష్ట్ర విద్యార్థులకు మిగిలేవి 650 సీట్లే. వీటిలో రెండు రౌండ్ల కౌన్సెలింగ్‌లో దాదాపుగా అన్ని సీట్లు నిండిపోయాయని విద్యార్థులు చెబుతున్నారు. మిగతా 650 సీట్ల విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు వెలువడేదాకా వేచి చూడాలని అంటున్నారు. కాగా, ప్రైవేటులో 1,500కు పైగా సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా కిందకు వస్తాయి. 35 శాతం మేనేజ్‌మెంట్ కోటా, 15 శాతం ఎన్నారై కోటాకు వెళ్తాయి.

### స్టేట్ రౌండ్ 1ను ప్రకటించాలి: టీ-జుడా

అఖిలభారత కోటా మూడో రౌండ్ నిర్వహణ ప్రారంభమయ్యేలోగా తెలంగాణలో స్టేట్ కౌన్సెలింగ్ ద్వారా రెండు రౌండ్లలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము రాహుల్, ఇసాక్ న్యూటన్, చైర్‌పర్సన్ డి. శ్రీనాథ్ ప్రభుత్వాన్ని

# ఆ గుడిలో దేవుడు లేడు.. అయినా జనాల క్యూ!



**ఆండాలమ్మ ఆలయ నిర్మాణం**

**అనివార్య కారణాలతో ప్రతిష్టించని విగ్రహం**

**ఫొటో షూట్‌కు చిరునామాగా పురాతన ఆలయం**

**అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రంగా మారే అవకాశం**

పెద్దపల్లి: గుడి ఉంటే దేవుడు ఉండాలి. దర్శనం చేసుకునేందుకు భక్తులు రావాలి. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాలి. కానీ, ఈ గుడిలో దేవుడిని దర్శించుకునేందుకు భక్తులు రారు. వెడ్డింగ్ ఫొటోషూట్, షార్ట్ ఫిల్మ్ షూటింగ్‌లు, పిక్నిక్‌ల కోసం వచ్చే సందర్శకులు, పర్యాటకులతోనే గుడి కళకళలాడుతోంది. ఆ గుడి ఏంటి? విశేషాలు, చరిత్ర తెలుసుకోవాలంటే పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామ పరిధిలోని ధర్మాబాద్ ప్రాంతానికి వెళ్లాల్సిందే.

### ఆండాలమ్మ గుడి కోసం..

13వ శతాబ్దంలో జైనుల కాలంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామ పరిధిలోని ధర్మాబాద్.. రాఘవాపూర్ సంస్థాన్యాదీశుల ఆదీనంలో ఉండేది. ఆయా సంస్థానాధీశులైన ఎరబాటి లక్ష్మీనరసింహారావు, ఆయన కుమారుడు లక్ష్మీకాంతరావు గుడికి అంకుర్పారణ చేసినట్లు చరిత్రకారులు, గ్రామస్తులు చెబుతున్నారు. తొలుత రంగనాయకస్వామి ఆలయాన్ని నిర్మించారు. దీనికి అనుబంధంగా 500 అడుగుల దూరంలో ఆండాలమ్మ దేవాలయం నిర్మించారు. ఈ రెండింటి మధ్య రోప్ వే నిర్మించి, దీనిద్వారా అమ్మవారిని రంగనాయకస్వామి ఆలయానికి తీసుకొచ్చి.. కల్యాణవేడుక జరిపించాలన్న ఆలోచనతో గుడి నిర్మించారు. దాని నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తి హఠాత్తుగా మృతి చెందటంతో.. ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయలేదు. అనంతరం వారి వారసులు సైతం అమ్మవారి విగ్రహం ఏర్పాటపై అంతగా ఆసక్తి చూపకపోవడంతో.. విగ్రహం లేకుండానే గుడి మిగిలిపోయింది.

### ఎత్తయిన కొండల మధ్య.. అద్భుత శిల్ప కళాసౌందర్యంతో..

దట్టమైన అడవి, చుట్టూ ఎత్తయిన పచ్చని కొండల నడుమ గుడి దర్శనమిస్తోంది. ప్రధాన గోపురంలో అమ్మవారు, గర్భగుడికి ఇరువైపులా దేవతామూర్తుల కోసం ప్రత్యేక గదులు, అందమైన మండపం నిర్మించారు. గోపురంపై జీవకళ ఉట్టిపడేలా చెక్కిన శిల్పాలు ఆకట్టుకుంటాయి. మండపానికి కొద్దిదూరంలో ఆలయానికి మరింత శోభను తీసుకొచ్చేలా విశాలమైన స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. అయితే, దేవత విగ్రహం లేకపోవడం, రంగనాయకుల స్వామి గుడి పరిధిలోని 439 ఎకరాల దేవాదాయ భూములు కాలక్రమంలో అన్యాక్రాంతమవడంతో.. ఈ గుడిని పట్టించుకునే వారు కరువయ్యారు. ఇటీవల పల్లె ప్రకృతివనం కార్యక్రమంలో ఆండాలమ్మ గుడిచుట్టూ ఉన్న మూడెకరాల్లో మొక్కలు నాటి పార్క్ ఏర్పాటు చేశారు. దీంతో పురాతన ఆలయాన్ని చూసేందుకు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ ప్రదేశం వెడ్డింగ్, షార్ట్ ఫిల్మ్ షూటింగ్‌ల చిరునామాగా మారింది.

### అభివృద్ధి చేయాలి

మా తాతల కాలంలో రాఘవపూర్ సంస్థానాదీశులైన ఎరబాటి లక్ష్మీనరసింహారావు ఆండాలమ్మ గుడి నిర్మించాడు. విగ్రహ ప్రతిష్ఠ సమయంలో.. ఎవరో చనిపోవడంతో అలాగే ఉండిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం గుడిని అభివృద్ధి చేస్తే బావుంటుంది.

**అందె పోచమల్లు, గ్రామస్తుడు**

### అరకొర సౌకర్యాలు

ప్రాచీన సంస్కృతి, శిల్పకళ ఉట్టిపడేలా గుడి నిర్మించారు. అనివార్య కారణాలతో ఆండాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేయలేదు.





ప్రస్తుతం అరకొర సౌకర్యాలు ఉన్నాయి. అయినా, వెడ్డింగ్, షార్ట్ ఫిల్మ్‌ల కోసం తెలుగు రాష్ట్రాల నుంచి సందర్శకులు, దర్శకులు వస్తున్నారు. ఈ గుడితోపాటు పక్కనే ఉన్న రంగనాయకులస్వామి ఆల యం, సబ్బితం జలపాతం, రామగిరి ఖిలాతో టూరిజం సర్క్యూట్ నిర్మించి, అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

# ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఫార్ములా-ఈ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులకు హైకోర్టు ?ఉత్తర్వులు అందాయి. దీంతో ఫిర్యాదుదారుడు దాన కిషోర్‌ను ఏడు గంటలపాటు ఏసీబీ ప్రశ్నించి.. స్టేట్‌మెంట్ నమోదు చేసింది. ఇక.. స్టేట్‌మెంట్ ఆధారంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారణకు పిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. దానకిషోర్ స్టేట్‌మెంట్ ఆధారంగా ఏసీబీ ఈ కేసులో విచారణ మొదలుపెట్టనుంది. త్వరలో కేటీఆర్, అరవింద్ కుమార్‌లకు నోటీసులు జారీ చేయనుంది. దానకిషోర్ స్టేట్‌మెంట్ ఆధారంగానే ఈ ఇద్దరినీ ప్రశ్నించే అవకాశం ఉంది. అలాగే ఆయన నుంచి తీసుకున్నన్న డాక్యుమెంట్లను వాళ్ల ముందు ఉంచే అవకాశం ఉంది. ఇక ఈ వ్యవహారంలో ఇప్పటికే దానకిషోర్ తెలంగాణ ప్రభుత్వానికి వివరణ ఇచ్చారు. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే.. హెచ్ఎండీఏ నుంచి డబ్బు బదిలీ అయినట్లు ప్రభుత్వానికి తెలిపారాయన.

### ఏ1గా కేటీఆర్

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇప్పటికే కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా



అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్‌కు ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు.

### ప్రధాన అభియోగం ఇదే..

ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. "అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా" అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం.

### నెక్స్ట్ ఏంటంటే..

ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే ఆ వ్యవహారం సంచలనాత్మకంగా మారడం ఖాయం.

# జీసీసీల చూపు హైదరాబాద్ వైపు!



హైదరాబాద్: హైదరాబాద్ నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు హబ్‌గా మారుతోంది. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై జీసీసీలను ఆకర్షించేందుకు హైదరాబాద్‌తో తీవ్రంగా పోటీ పడుతున్నప్పటికీ.. ఈ రంగంలో తెలంగాణ రాజధాని నగరం స్పష్టమైన ఆధిపత్యం కనబరుస్తోంది. గడిచిన ఐదేళ్లలో భారత్‌లో 1,700 జీసీసీలు, 2,975 జీసీసీ యూనిట్లు ఏర్పాటు కాగా, వీటిలో 30 శాతం హైదరాబాద్‌లోనే నెలకొల్పటం గమనార్హం. 2019లో హైదరాబాద్‌లో 230 జీసీసీలు ఉండగా 2024 నాటికి వీటి సంఖ్య 355కు చేరింది. భారత సాంకేతిక వాతావరణం, ఉద్యోగాల కల్పన, మార్కెట్ వృద్ధి, సామర్థ్యాల పెంపుదల తదితరాల్లో 2030 నాటికి జీసీసీలు కీలకపాత్ర పోషిస్తాయని అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాల నిర్వహణ కోసం స్థానిక నైపుణ్యాలు, ప్రావీణ్యత, వనరులను ఒడిసి పట్టుకునేందుకు దిగ్గజ కంపెనీలు వ్యూహాత్మకంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీ'(నాస్కామ్) తెలంగాణలో జీసీసీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరిస్తూ ఇటీవల 'జీసీసీ తెలంగాణ ప్లే బుక్'ను విడుదల చేసింది.

### తెలంగాణ అనుకూలతలు ఇవే..!

హైదరాబాద్‌లో నాణ్యమైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు, స్టార్టప్ వాతావరణం వేగంగా వృద్ధి చెందుతుండటం. భూమి కొనుగోలుపై రాయితీ, ఐటీ పార్క్ ప్రోత్సాహకాలు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, విద్యుత్ రాయితీ, పేటెంట్‌కు మద్దతు. టాస్క్, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఏటా వేలాది మందికి నైపుణ్య శిక్షణ, ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, ఐఎస్‌బీ వంటి అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఉండటం. వివిధ రంగాల్లో జీసీసీల ఏర్పాటుకు అనువుగా వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో 40 లక్షల నుంచి 60 లక్షల చదరపు మీటర్ల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వ సంస్థలైన టీ హబ్, వీ హబ్, టీఎస్ఐసీ వంటి స్టార్టప్ ఇంక్యుబేటర్లతో 50కి పైగా జీసీసీలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తెలంగాణలో ఏటా స్టెమ్ కోర్సుల్లో (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్) లక్షకు పైగా విద్యార్థులు పట్టభద్రులవుతున్నారు. వీరిలో 80 వేల నుంచి 90 వేల మంది ఇంజనీరింగ్, సాంకేతిక రంగాలకు చెందినవారే. డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువుగా భూకంప సంభావ్యత తక్కువగా ఉండటం, ఏఐ సాంకేతికతకు సంబంధించిన మౌలిక వసతులు ఎక్కువగా ఉండటం.

### జీసీసీల దృష్టి ఉన్న రంగాలివే..

తెలంగాణలో ఏర్పాటవుతున్న జీసీసీలు కొన్ని ప్రధాన రంగాల్లో కార్యకలాపాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్/ఇంటర్‌నెట్, ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ, సెమీకండక్టర్, ఫార్మాస్యూటికల్స్, రిటైల్, మెడికల్ డివైజెస్, టెలి కమ్యూనికేషన్స్, బీఎఫ్ఎస్ఐ, ఆటోమోటివ్, వృత్తిపరమైన సేవల రంగాల్లో జీసీసీల ఏర్పాటుకు సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. తెలంగాణలో ఏర్పాటైన జీసీసీలన్నీ హైదరాబాద్‌లో.. ప్రత్యేకించి గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, మణికొండలోనే కేంద్రీకృతమయ్యాయి. అయితే ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, సిద్దిపేట, మహబూబ్‌నగర్‌లోనూ జీసీసీల ఏర్పాటుకు మౌలిక వసతులు అందుబాటులో ఉన్నట్లు నాస్కామ్ ప్రకటించింది.

## గ్రామీణ బ్యాంకుల విభజన

గ్రామీణ బ్యాంక్‌ల విభజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. వరంగల్ కేంద్రంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్(ఏపీ జీవీబీ)కు తెలంగాణతో బంధం తెగిపోనుంది. ఏపీ జీవీబీని తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ)లో విలీనం చేసేందుకు అంతా సిద్ధం చేశారు. గ్రామీణ బ్యాంక్‌లన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏపీ జీవీబీ అధికారులు ఒకడుగు ముందుకేసి విభజనకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ఏపీ జీవీబీల్లో ప్రస్తుతం లావాదేవీలను సైతం నిలిపివేసి, విలీన ప్రక్రియకు సంబంధించి సాంకేతికపరమైన పనులను వేగవంతం చేశారు. ఈ నెల 28 నుంచి 31 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఏపీ జీవీబీల్లో బ్యాంకింగ్, ఆన్‌లైన్ సేవలు (యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్) అందుబాటులో ఉండవని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. జనవరి 1నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకే పరిమితం కానుంది.

**ఉద్యోగుల పంపకాలు షురూ**

ఏపీ జీవీబీ 493 బ్రాంచిలు తెలంగాణలోనూ, 278 బ్రాంచిలు ఆంధ్రప్రదేశ్ (ఉత్తరాంధ్ర జిల్లాల్లో మాత్రమే)లో ఉన్నాయి. ఏపీ జీవీబీని టీజీబీలో విలీనం చేసే క్రమంలో వీటిలో పనిచేస్తున్న ఉద్యోగుల పంపకాలపై బ్యాంక్ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. స్థానికత ఆధారంగా ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ఆప్షన్లు తీసుకుంటున్నారు. అయితే తెలంగాణ నుంచి ఆంధ్రకు వచ్చేందుకు సుమారు 700 మందికి పైగా ఉన్నట్టు తెలుస్తోంది. వీరందరినీ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న బ్యాంక్‌ల్లో సర్దుబాటు చేయాల్సి ఉంది. వీరిని ఎప్పటిలోగా ఆంధ్రకు తీసుకొస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**కొత్తగా వచ్చే వారిని ఏం చేస్తారో?**

ఏపీ జీవీబీల్లో 150 ప్రొబేషనరీ ఆఫీసర్స్ (ఆఫీసర్స్ స్కేల్%-%1) పోస్టుల భర్తీ కోసం ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐబీపీఎస్ ద్వారా ఎంపికైన వారికి జనవరి 1న పోస్టింగ్‌లు (బ్యాంక్ అలాట్‌మెంట్) ఇవ్వనున్నారు. ఇదే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. సరిగ్గా జనవరి 1న తెలంగాణలోని ఏపీ జీవీబీ బోర్డులన్నీ టీజీబీగా మారబోతున్నాయి. ఇదే రోజున కొత్త పీవోలకు బ్యాంక్ బ్రాంచి కేటాయింపు ఉత్తర్వులు జారీ కానున్నాయి. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం ఉమ్మడి జిల్లాలకు చెందిన అభ్యర్థులు స్థానికంగా పోస్టు దక్కించకోవటం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసుకుని(వరంగల్ కేంద్ర కార్యాలయం కాబట్టి) పరీక్షకు హాజరవుతుంటారు. తెలంగాణ ఉన్న ఏపీ జీవీబీ బ్రాంచిలో పోస్టింగ్ వచ్చినా, తదుపరి బదిలీల్లో ఏపీకి రావొచ్చనే ధీమా ఉండేది. కానీ తాజా పరిణామాలు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఉద్యోగార్థులకు ఆందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణను ఎంపిక చేసినా స్థానికతను పరిగణనలోకి తీసుకుని ఉత్తరాంధ్ర జిల్లాల్లో గల ఏపీజీవీబీలకు కేటాయిస్తారనే ఆశతో ఉద్యోగార్థులు ఎదురుచూస్తున్నారు.

**ఒకే గొడుగు కిందకు గ్రామీణ బ్యాంక్‌లు**

రాష్ట్రంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ (కడప హెడ్‌క్వార్టర్), చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్(గుంటూరు హెడ్ క్వార్టర్), సప్తగిరి గ్రామీణ బ్యాంక్ (చిత్తూరు హెడ్ క్వార్టర్) కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. రీజినల్ రూరల్ బ్యాంక్(ఆర్ఆర్‌బీ)గా అభివర్ణించే ఈ మూడింటితో పాటు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీ జీవీబీలను కలిపి రానున్న రోజుల్లో రాష్ట్రమంతా ఒకే రీజినల్ బ్యాంక్ పరిధిలోకి తీసుకొచ్చేలా శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక




# దౌత్య వైపరీత్యం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ మధ్య శ్వేతసౌధం సాక్షిగా జరిగిన తగాదా యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. 1971, అక్టోబర్‌లో అప్పటి పాక్ సైనిక ప్రభుత్వం, తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జరుపుతున్న నరమేధంపై నాటి అమెరికా అధ్యక్షుడు నిక్సన్, భారత ప్రధాని ఇందిరాగాంధీకి మధ్య తీవ్రస్థాయిలో జరిగిన చర్చను ఇది గుర్తు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ మధ్య శ్వేతసౌధం సాక్షిగా జరిగిన తగాదా యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. 1971, అక్టోబర్‌లో అప్పటి పాక్ సైనిక ప్రభుత్వం, తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జరుపుతున్న నరమేధంపై నాటి అమెరికా అధ్యక్షుడు నిక్సన్, భారత ప్రధాని ఇందిరాగాంధీకి మధ్య తీవ్రస్థాయిలో జరిగిన చర్చను ఇది గుర్తు చేసింది. ఎవరు దురాక్రమణకు దిగారు, ఎవరు బాధితులనేది అప్పటి అమెరికా అధ్యక్షుడైన నిక్సన్ పట్టించుకోలేదు. ఇప్పటి అధ్యక్షుడు ట్రంప్ కూడా పట్టించుకోవడం లేదు.స్పష్టంగా చెప్పాలంటే అమెరికాకు ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యం. అన్ని సంబంధాలు ఆర్థిక సంబంధాలే అంటుంది మార్క్సిజం. అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఉన్న సంబంధాలు అలాంటివే. ట్రంప్ వృత్తిపరమైన రాజకీయవేత్త కాదు, ఆయన ఓ వ్యాపారి. ఏదైనా పని తలపెట్టాలంటే దానివల్ల కలిగే లబ్ధి ఏమిటనేది చూడటం వ్యాపార లక్షణం. ఇక్కడ శాంతి పేరిట ఒక ఒడంబడిక లాంటిది ట్రంప్ సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తున్నది.అది పూర్తిగా రష్యాకు అనుకూలంగా, ఉక్రెయిన్‌కు, తద్వారా నాటో దేశాలకు భద్రతా పరంగా వ్యతిరేకంగా ఉండనేది బహిరంగ రహస్యమే. కానీ, ట్రంప్ అవేవీ పట్టించుకోవడం లేదు. అమెరికా అందించిన సాయం పూర్తిగా నిరర్థకమైపోయినట్టుగా ఆయన వాపోతున్నారు. ఉక్రెయిన్‌కు అమెరికా భారీ సాయమే అందించింది. అదీ, రష్యాతో యుద్ధం చేసేందుకు. అందుకు సరైన కృతజ్ఞత ఉక్రెయిన్ నుంచి రావడం లేదనేది ట్రంప్ ఫిర్యాదు. ఆ కృతజ్ఞతా భావం ఏ రూపంలో రావాలని ట్రంప్ ఆశిస్తున్నారనేది ఆలోచిస్తే అసలు సంగతి అర్థమవుతుంది.ఉక్రెయిన్‌లో ఉన్న ఖనిజ సంపదను, మరీ ముఖ్యంగా అధునిక సాంకేతికతకు కీలక వనరైన లిథియం గనులను అమెరికాకు అప్పగించాలనేది ట్రంప్ పంతం. అంటే, అమెరికా చేసిన సాయానికి ప్రతిఫలంగా ఉక్రెయిన్ తన సహజ సంపదలను తమకు ధారాదత్తం చేయాలనడం ఒక రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్ ధోరణిని తలపిస్తున్నది. మరీ ఇంత బహిరంగంగా, మీడియా సమక్షంలో జరిగిన చర్చల్లో ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈ డిమాండ్లను ముందుకుతేవడం కొంచెం విచిత్రంగానే అనిపిస్తున్నప్పటికీ, అమెరికా ప్రయోజనాల దృష్ట్యా ట్రంప్ ఆలోచిస్తున్నది అదే.మీడియా సమావేశంలో జరిగిన సంవాదంలో ట్రంప్ డిమాండ్లను జెలెన్‌స్కీ నిరాకరించడం సబబే అని చెప్పక తప్పదు. ఎందుకంటే ఇంత గడుసైన రీతిలో వ్యవహరిస్తున్నప్పుడు దానికి తాను బహిరంగంగా తలొగ్గినట్టు కనిపించడం ఏ అధ్యక్షుడికీ ఇష్టం ఉండదు. అలాంటి చర్య ఉక్రెయిన్‌లో జెలెన్స్కీ పరపతిని పూర్తిగా ధ్వంసం చేస్తుందన్న సంగతి అందరికీ తెలుసు. ఈ వాగ్యుద్ధం తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడిని, ఆయన వెంట వచ్చిన ప్రతినిధి బృందాన్ని అవమానకరమైన రీతిలో బయటకు పంపించి వేశారనే వార్త మరింత విస్మయం కలిగిస్తున్నది.యుద్ధ సాయం విషయంలో అమెరికా వెనక్కి తగ్గడం వల్ల అటు 'నాటో'లోనూ లుకలుకలు బయలుదేరాయి. ట్రంప్ మొదటి నుంచీ నాటోకు వ్యతిరేకమే. నాటోలాంటి గుదిబండలు అమెరికాకు అవసరం లేదన్నది ట్రంప్ ఆలోచన. ట్రంప్ ధోరణి పట్ల మొదట్లో కొంత వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, ఉక్రెయిన్ విషయంలో ముందుకు వెళ్లాలా? వద్దా? అన్నదానిపై నాటో దేశాల్లోనూ తర్జనభర్జనలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో అమెరికా చేసిన సాయానికి కృతజ్ఞతగా ఉంటామని జెలెన్స్కీ చేసిన తాజా ప్రకటనను నిస్సహాయస్థితిలో వ్యక్తమైన అనివార్యతగా భావించాలి. వైట్‌హౌస్‌లో ఒప్పుకోనప్పటికీ, మరో రకంగా అమెరికా ముందు ఉక్రెయిన్ మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది? అన్నది నిజానికి దగ్గరగా ఉన్న అనుమానం. అయితే, అమెరికా ఇలా బాహాటంగా తనకు ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యమని తెగించి చూపడం ప్రపంచ దేశాలను సమస్యల నుంచి బయటపడేయడం మాటేమో గానీ మరింతగా సంక్షోభంలోకి కూరుకుపోయేలా చేసే అవకాశం ఉంది.

# స్త్రీల చైతన్యానికి దివిటీ..'సుభద్రా కల్యాణము'


**'రుక్మిణి, సుభద్రా కల్యాణము'లు ఎంతో ప్రసిద్ధిగాంచినవి. యుక్త వయస్సులో ఉన్న పెళ్లి కాని యువతులు శ్రీకృష్ణుడు, అర్జునుడి లాంటి విశిష్ఠ లక్షణాలు కలిగిన వ్యక్తులు భర్తలుగా రావాలని ఆకాంక్షిస్తూ వీటిని పారాయణం చేయడం పరిపాటి.**



'రుక్మిణి, సుభద్రా కల్యాణము'లు ఎంతో ప్రసిద్ధిగాంచినవి. యుక్త వయస్సులో ఉన్న పెళ్లి కాని యువతులు శ్రీకృష్ణుడు, అర్జునుడి లాంటి విశిష్ఠ లక్షణాలు కలిగిన వ్యక్తులు భర్తలుగా రావాలని ఆకాంక్షిస్తూ వీటిని పారాయణం చేయడం పరిపాటి. తొలి తెలుగు కవయిత్రి, 15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక తిమ్మక్క 'సుభద్రా కల్యాణము'ను వస్తువుగా స్వీకరించి ఒక ద్విపద రచన గావించారు. ఇందులో స్త్రీలను చైతన్యపరిచే అంశాలను చాలా సమయోచితంగా క్రోడీకరించారు. ముఖ్యంగా బహు భార్యత్వమనే సాంఘిక దురన్యాయానికి బలైపోతున్న మహిళలు సమాజంలో ఎంతోమంది ఉన్నారని, పురుషుడికి ఒక భార్య ఉండగా, మరికొందరిని వివాహమాడినప్పుడు, మొదటి భార్య ఎంతటి మనస్తాపానికి గురవుతుందో, ఆమె మానసిక సంఘర్షణ గురించి చెప్పాల్సిన పనిలేదని తిమ్మక్క ఈ రచన ద్వారా వెల్లడించారు. అంతేకాదు, అది అనుభవించేవారికే తెలుస్తుందన్నారు. దీన్ని తిమ్మక్క స్వయంగా ఎదుర్కొన్న విదుషీమణిగా సాహితీప్రియులకు ఎరుకే. పదకవితా పితామహులైన అన్నమాచార్యులకు (1408-1503) తిమ్మక్క (తిరుమలాంబ), అక్కలమ్మలని ఇద్దరు భార్యలు.నన్నయ భారతం ఆదిపర్వంలోని అష్టమాశ్వాసంలో 135 గద్య పద్యాలలో విజయవిలాసం రాశాడు. దీన్ని ఆధారం చేసుకునే తిమ్మక్క 'సుభద్రా కల్యాణము' వెలయించింది. ఇందులో 1,163 పంక్తులు ప్రాసలేని మంజరీ ద్విపదలో ఉన్నాయి. ఈ లఘుకృతిని సుప్రసిద్ధ పరిశోధకులైన వేటూరి ప్రభాకరశాస్త్రి శ్రీకాళహస్తి రాజావారి ఆస్థాన తాళపత్ర గ్రంథ సంచయం నుంచి వెలికితీసి, పరిష్కరించి, పీఠిక రాయగా, 1950లో టీటీడీ ప్రచురించింది. ఇదే ప్రతి 1956లో పునర్ముద్రణ కూడా పొందింది.సాధారణంగా కావ్యావతారికలో చాలామంది తమ పేరు రాసుకుంటారు. కానీ, తిమ్మక్క మాత్రం కావ్యం చివర్లో అవనిలో 'తాళ్లపా-కన్నయ్యగారి/ తరుణి తిమ్మక చెప్పె- దాసు సుభద్ర/కల్యాణ మను పాట- కడుమంచి తేట/పలుకుల, నీపాట- పాడినా విన్న/శ్రీహరి వారికి- చేరువై యుండు/నానాట పాపములు- నాశనం బౌను/అప్తులు బంధువు- లను వృందగలరు/సప్త సంతానములు- సమకూర గలవు' (సుభద్రా కల్యాణము పుట: 47) అని రాశారు. ఇది ఒక పెండ్లి పాట. దీన్ని ఎవరికి అంకితం ఇచ్చారన్నది ఆమె చెప్పలేదు. రచయితలు మామూలుగా ఆశ్వాసం ఆదిలోగాని, ముగింపులోగాని పూర్వ కవులను స్తుతిస్తుంటారు. అయితే, తిమ్మక్క మాత్రం అవేవీ చేయకుండా నేరుగా విషయంలోకి వెళ్లారు. అర్జునుడు సుభద్రను వివాహమాడినదే ఇందులోని కథావస్తువు.కథలో సుభద్ర ఉండే ఇల్లు రత్నాల బొమ్మరిల్లు లాంటిది. అక్కడ దంతపు బొమ్మలు తయారుచేసుకొని వాటిని అలంకరించి వినోదిస్తుంటుంది సుభద్ర. ఆమె ప్రవర్తన చిన్నపిల్లలా తోస్తుంది. అక్కడికి అర్జునుడు వచ్చి, తానే పురోహితుడై బొమ్మల పెళ్లి చేయించాడు. దీన్ని తీర్చిదిద్దడంలో తిమ్మక్క తీసుకున్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటాయి. ఒకసారి అర్జునుడు సుభద్ర చెయ్యి పట్టుకొని నర్మగర్భంగా నీకు జాతకం చెప్తానన్నప్పుడు కోప్పడి తన అన్న అయిన శ్రీ కృష్ణుడితో ఫిర్యాదు చేస్తుంది. అప్పుడు కృష్ణుడు ఆమెను బుజ్జగించి, బలరామునితో ఏమైనా చెప్పిందేమోనని కంగారు పడతాడు. అనంతరం ఎందుకు ఇలా చేశావని అర్జునుడిని కూడా ప్రశ్నిస్తాడు. సుభద్రకు అర్జునుడిపై ఉన్న కోపాన్ని చల్లార్చేందుకు శౌరి 'అమ్మరా! ముద్దుల- గుమ్మ రా! వేగ/కొమ్మ రా! నవకంపు- బొమ్మ రావమ్మ!/ముత్యాలసరమ రా! ముద్దరాలా రా!/చిత్తజుబాణమా! %-% చెలియ రావమ్మ!' (పుట: 18) అని ప్రేమగా సంబోధించినట్టు తిమ్మక్క పేర్కొన్నది. స్త్రీ హృదయాన్ని బాగా అవగాహన చేసుకున్న తిమ్మక్క అదే శ్రీకృష్ణుడితో మాయ యతిని గురించి పలికిస్తుంది. పాశుపతం పొందేటప్పుడు అర్జునుడు శివుడితో యుద్ధం చేశాడు కదా! ఆయనే ఈ యతీశ్వరుడని చెప్పటంతో కృష్ణుడి ఆంతర్యాన్ని సుభద్ర గ్రహించి వారికి కావాల్సిన సపర్యలు చేస్తుంటుంది.కావ్యంలో తిమ్మక్క చిలుక రాయబారాన్ని నడిపి అర్జునుడి అందచందాలను ఇలా ఎంత గొప్పగా వర్ణిస్తుంది. ఈ వర్ణన చేమకూర వేంకటకవి లాంటి వారి కి ఆదర్శమైంది. నన్నయ భారతంలో ఈ వర్ణన లే దు. అప్పటికే ప్రబంధాలు మొదలైన కాలమది. శ్రీనాథుడు మొదలు రామరాజ భూషణుడి వరకు మన ప్రబంధాల్లో ఎలాంటి వర్ణనలు చోటుచేసుకున్నాయో మనం చూశాం. ప్రబంధ కవులు స్త్రీని వర్ణించినదానికీ, ఒక స్త్రీగా తిమ్మక్క పురుషుడిని వర్ణించినదానికి వ్యత్యాసాన్ని మనం అర్థం చేసుకోవాలి. అప్పటి సాహిత్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్త్రీలు పురుషులతో సామరస్యాన్ని కోరుకుంటుంటే, పు రుషులు మాత్రం స్త్రీని కావ్యాల్లో అశ్లీలం గా వర్ణించడం ఎంతవరకు సమంజసం?!అర్జునుడు తన తీర్థయాత్రలో భాగంగా ఉలూచి, చిత్రాంగదలను వివాహం చేసుకోవడం, ఐదుగురు అప్సరసలకు శాపవిముక్తి కలిగించడం, బభ్రువాహన జననం మున్నగు విషయాలను తిమ్మక్క సంక్షిప్తం చేసి, సుభద్ర కల్యాణాన్ని మాత్రం విస్తరించడానికి ప్రయత్నించారు. సాధారణంగా మన తెలుగువారి ఇండ్లలో కనిపించే అనుబంధాలు, అనురాగాలు, అన్నదమ్ముల ప్రేమ లు, వది నా మరదళ్ల ఆప్యాయతలను తిమ్మక్క అర్జునుడు, ద్రౌ పది, కృష్ణుడు, బలరాము డు, రుక్మిణి, సుభద్ర పా త్రల ద్వారా చెప్పారు. సుభ ద్ర పాత్రను తిమ్మక్క తీర్చిదిద్దేందుకు ఎ న్నో జాగ్రత్తలు తీసుకున్నది. ఆమెతో ఈడుకు తగిన ఆటలు ఆడించింది. గొప్ప భద్రతకు సుభద్ర మనసును చిహ్నం చేసింది. దీని మూలంగానే చేమకూర వేంకటకవి తమ 'విజయవిలాసము'లో 'మన సుభద్ర మనసు భద్రమయ్యే'అన్నారనిపించింది. ఆనాడు పురుషులు రాజ్యమేలుతున్న సాహిత్యంలోకి ఒక స్త్రీ ఏ విధంగా ప్రవేశించింది? దానికి ప్రేరణ ఏమై ఉంటుంది? కేవలం రాజ ఆస్థానాల్లోనూ, సంస్థానాల్లోనూ ఉన్నటువంటి సాహిత్య రూపాలు సామాన్య ప్రజల చేరువలోకి తాళ్లపాక తిమ్మక్క ఈ కావ్యం ద్వారా తీసుకురావడం ఒక సాహసమనే చెప్పాలి. దీంతో తిమ్మక్క ఇటు తెలుగు సాహిత్యానికి, ము ఖ్యంగా స్త్రీ సాహిత్యానికి ఎంతో ఆదర్శనీయంగా నిలబడింది. నిజానికి అర్జునుడు ఆ కాలం లో చేసిన యాత్రలను బట్టి ఆయనకు విజయుడనే పేరు వచ్చింది. 'విజయవిలాసము' వంటివి అర్జునుడి కేంద్రంగా నడిస్తే, తిమ్మక్క ఒక స్త్రీగా ఆమె అస్తిత్వాన్ని తెలపడానికి 'సుభద్రా కల్యాణము' అనే పేరు పెట్టిందనవచ్చు. కావ్యంలో సుభద్రార్జునుల ప్రేమానురాగాన్ని వెల్లడించే సందర్భంలో మిగతా వర్ణనలు ఎంతో ఆసక్తిని రేపుతాయి. పెండ్లయిన పురుషులు మరొక స్త్రీని ఇష్టపడటం జరిగిందంటే అలాంటివారిని నమ్మకూడదనీ, బహు భార్యత్వం ఉన్నచోట సవతులపై ఈర్ష్యాద్వేషాలు పెంచుకోవడం కన్న, సవతితో ఎటువంటి వంచనలకు పోకుండా ప్రేమగా ఉండమని రుక్మిణి తన స్వానుభవాన్ని తెలుపుతుంది.సుభద్ర అత్తవారింటికి వెళ్లినప్పుడు ద్రౌపదికి నమస్కారం చేసి ఆవిడ హృదయాన్ని చూరగొంటుంది. సుభద్రార్జునులకు శోభన ఏర్పాట్లప్పుడు ఆ బాధ్యత మొత్తం ద్రౌపది తీసుకున్నట్టు కావ్యంలో ఉన్నది. బాగా అలంకరించుకొని వస్తున్న సుభద్రార్జునులను చూసిన ద్రౌపది 'ఋణ ఋణత్కారమై పణతు లిద్దరును' (పుట: 44) అంటూ జోడు చిలుకల్లా శోభిల్లుతున్నారని భావించింది. మరో చోట తిమ్మక్క 'మూడువేల్ వెలసేయు ముక్కఱ బెట్టె' (పుట: 23)నంటూ%ా% సుభద్ర అర్జునుడి దగ్గరకు వెళ్లిందని చెప్పడంలో ఆమె అలంకార ప్రీతిని మనం అర్థం చేసుకోవాలి.పూర్వం సవతుల మధ్య ఉన్న స్నేహ సంబంధాలు నేడు కనబడటం లేదు. అయినప్పటికీ అర్థం చేసుకునేవాళ్లు లేకపోలేదు. దీనివల్ల స్త్రీకి కలిగే హృదయవేదన చెప్పలేనిది. నిజానికి అప్పట్లో రాజులకు ఎంతోమంది భార్యలు, ఉంపుడుగత్తెలుండేవారు. వారిలో రాజుకు సర్వస్వాన్ని అర్పించిన స్త్రీకి ఎంత బాధ ఉంటుందో మాటల్లో చెప్పలేం కదా! అలాంటి జటిలాంశం నుంచి మహిళ ఎలా బయటపడుతుందనేదానికి నిదర్శనంగా తిమ్మక్క ఈ కావ్యంలో సుభద్రను అర్జునుడి దగ్గరికి పంపించినప్పుడు ద్రౌపది.. 'తలపోసె మనసులో- తాళంగ లేక/ యేమి వస్తువులైన నియవచ్చు గాని/ప్రాణేశు నిచ్చి మరి- బ్రతుకంగా రాదు!' (పుట: 45) అని వాపోయింది. ఏ వస్తువునైనా ఇవ్వచ్చు కానీ, ప్రాణానికి ప్రాణమైన భర్తనిచ్చి ఎట్లా బతకాలని కుమిలిపోతుంది. నిజానికి ఆకాలపునాటి అంతఃపురాల్లో విపరీతమైన రాజకీయాలు జరుగుతుండేవి. ముఖ్యంగా స్త్రీలు ఎత్తుకు పై ఎత్తులు వేసేవారు. ఏదిఏమైనప్పటికీ అన్నికాలాల్లో స్త్రీల మధ్య ఆరోగ్యకరమైన సత్సంబంధాలను నెలకొల్పే గొప్ప కావ్యం 'సుభద్రా కల్యాణమ'ని చెప్పవచ్చు.

# ఆధునిక కవితా ఉద్యమాల కాణాచి మన తెలంగాణ

**తెలుగు సాహిత్యరంగంలో ఆంధ్ర ప్రాంత సాహిత్య వికాసానికి కారణం ఆ ప్రాంతం ఆంగ్లేయుల పాలనలో ఉండటం ఒక కారణమైతే, పాఠశాల స్థాయి నుంచే ఆంగ్లభాష అమలు కావడం మరో కారణమని, తెలంగాణలో ఆధునిక వికాసం లేదని, దానికి కారణం ఉర్దూ అధికార భాషగా ఉండటమేనన్న వాదన చెలామణిలో ఉండేది. తెలంగాణ ఉద్యమం మొదలైన తర్వాత జరిగిన పరిశోధనలతో ఆ వాదనకు కాలంచెల్లింది.**




తెలుగు సాహిత్యరంగంలో ఆంధ్ర ప్రాంత సాహిత్య వికాసానికి కారణం ఆ ప్రాంతం ఆంగ్లేయుల పాలనలో ఉండటం ఒక కారణమైతే, పాఠశాల స్థాయి నుంచే ఆంగ్లభాష అమలు కావడం మరో కారణమని, తెలంగాణలో ఆధునిక వికాసం లేదని, దానికి కారణం ఉర్దూ అధికార భాషగా ఉండటమేనన్న వాదన చెలామణిలో ఉండేది. తెలంగాణ ఉద్యమం మొదలైన తర్వాత జరిగిన పరిశోధనలతో ఆ వాదనకు కాలంచెల్లింది. అయితే, తెలంగాణ కేంద్రంగా వెలువడిన సాహిత్య చరిత్ర గ్రంథాలను పరిశీలిస్తే.. యూరోపు కేంద్రంగా గత శతాబ్దిలో తలెత్తిన అనేక కవిత్వ సాహితోద్యమాలను పరిచయం చేసిన అపురూప చరిత్ర గ్రంథాలు తెలంగాణ నుంచే వచ్చాయనే విషయం తేలుతుంది. అక్కడ రాజుకున్న ఆధునిక కవితోద్యమాలను చర్చిస్తూ వెలువడిన నాలుగు గ్రంథాలను పరిచయం చేయడమే ఈ వ్యాసరచన లక్ష్యం.ఒకటవది 'నవ్యాంధ్ర సాహిత్య వీధులు': వెలువడిన కాలం 1942. రచయిత నిజాం కళాశాల తెలుగు శాఖలో అధ్యాపకుడైన కురుగంటి సీతారామయ్య. ఆంధ్రలో పుట్టి హైదరాబాద్‌లో స్థిరపడిన చరిత్రకారుడు. మొదలు ఈ గ్రంథం మూడు భాగాలుగా వెలువడింది. వీటిలో ఆనాటి మద్రాసు రాష్ట్రంలో బ్రిటిష్ పరిపాలన వల్ల ఆంగ్లభాష వల్ల ఆంధ్ర ప్రాంతాన సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో వచ్చిన మార్పులపై వెలువడిన రచనలపై, కావ్యాలపై పరిచయం ఉన్నది. సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఆంగ్ల వలసీకరణ తెచ్చిపెట్టిన అనేక మార్పులపై విమర్శనాత్మక వ్యాఖ్యానం ఉన్నది.1900 తొలి దశకాల్లో నాయని వెంకట రంగారావు స్థాపించిన విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి గురించి అందులో భాగమైన కొమర్రాజు లక్షణరావు గురించి ఈ సంస్థ ప్రచురించిన అనేక గ్రంథాల వివరాల ప్రస్తావన ఉన్నది. మూడవ భాగంలో రియలిజం, ఐడియలిజం అన్న అత్యంత ఆధునిక భావాల గురించి విపులమైన చర్చ ఉన్నది. 3 భాగాలతో వెలుడిన నవ్యాంధ్ర సాహిత్య వీధులు ఆ తర్వాత అంటే%ా% 1941 నుంచి 1950ల వరకు నాటి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో తలెత్తిన కవితోద్యమాలతో 4వ భాగాన్ని కూర్చి 1950లలో 2వ ముద్రణ చేశారు. ఇందులో చాలామంది కవుల ప్రస్తావన ఉన్నప్పటికీ శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబుపై కవిత్వం కేంద్రంగా ఈ చర్చ నడిచింది.ఇదే భాగంలో ఆంధ్ర, తెలంగాణ కేంద్రంగా నడిచిన అభ్యుదయ సాహిత్యోద్యమం గురించి చాలా వివరాలున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఆళ్వారుస్వామి నడిపిన అభ్యుదయ సాహిత్యోద్యమంపై చర్చలోకి రాని విషయాలున్నాయి. తెలంగాణకు చెందిన కాళోజీ నారాయణరావు, దాశరథి గురించి గొప్ప విశ్లేషణలున్నాయి. సురవరం, దేవులపల్లి రామానుజరావు, గార్లపాటి రాఘవరెడ్డిలతో పాటు నాటి తెలంగాణలో క్రియాశీలకంగా ఉన్న కవులు ఆయా సంస్థల పేర్లు, వనపర్తి వంటి సంస్థానాల కేంద్రంగా నాటి యువ కవులు చేసిన సాహిత్య కృషి, ప్రస్తావనలున్నాయి.రెండవ గ్రంథం 'ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయము ప్రయోగము: ప్రయోగాలు' రచయిత మహాకవి డాక్టర్ సినారాయణ రెడ్డి. వెలువడిన కాలం 1967. ఈ మహా గ్రంథం తెలుగు సాహిత్యంలోనే విశిష్ఠమైనది. తెలుగులో మొదటి ప్రపంచయుద్ధ కాలం తర్వాత తెలుగు సాహిత్యాన్ని ఊపేసిన భావ కవిత్వాన్ని (ఇంగ్లిష్‌లో రొమాంటిక్ పోయెట్రీ) అనేక కోణాల్లో చర్చించిన మహా గ్రంథమిది. అంతేకాదు, రెండు ప్రపంచ యుద్ధాల మధ్య ఐరోపాను చుట్టుముట్టిన అనేక కవితా ఉద్యమాల తాత్త్విక భూమికను అతి నవ్యకవితా ధోరణులు అనే శీర్షికలో మొత్తం 8 భాగాలుగా చేసి విశ్లేషించాడు. వీటికి తోడు నిరాశవాద ధోరణితో పాటు సింబాలిజం, డాడాయిజం, వంటివాటిని కూడా చేర్చాడు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య ఫ్రెంచ్, ఆంగ్ల కవితారంగాన్ని చుట్టుముట్టేసిన తీరును ప్రామాణికమైన ఆధారాలతో విశ్లేషించాడు. ఫ్రెంచి కవితా రంగంలో ఇమేజిజానికి ప్రఖ్యాతిగాంచిన కవులు మాలార్మే, లాపోలను పరిచయం చేసి, వారు వచన కవితను తీర్చిదిద్దిన తీరును చర్చించాడు. ఈ ధోరణుల ప్రభావంతో రాసిన శ్రీశ్రీ, నారాయణబాబు, పఠాబి, ఆరుద్ర వంటి కవుల కవితను విశ్లేషించాడు. ఈ నవీన ధోరణుల ప్రభావంతో శ్రీశ్రీ కవితా రచనకు పూనుకోవడం వల్ల తెలుగులో వచన కవితకు చక్కని స్థానమేర్పడిందని, అపూర్వ వైవిధ్యం ఏర్పడిందని వ్యాఖ్యానించాడు. సింబాలిజం అన్న ధోరణిని పరిచయం చేసి ఆరుద్రను సింబాలిస్టు కవిగా విశ్లేషించాడు. కవిత్వంలో కామప్రధానం, వైచిత్రి ప్రియత్వం వంటి ధోరణుల తాత్విక భూమికను చర్చిస్తూ ప్రఖ్యాత సైకాలజిస్టు ఫ్రాయిడ్‌ను పరిచయం చేశాడు.3వ గ్రంథం 'ఆధునిక తెలుగు కవిత్వం వాస్తవికత అధివాస్తవికత': రచయిత నందిని సిధారెడ్డి, వెలువడిన కాలం: 1988. ఈ పుస్తకం రెండు భాగాలుగా ఉన్నది. ఒకటి వాస్తవికతపై చర్చ, మరొకటి అధివాస్తవికతపై చర్చ. ఇతర రెండు పుస్తకాల పరిచయంలో కూడా అధివాస్తవికతను చర్చించినందున వాస్తవితకను రచయిత విశ్లేషించిన తీరును పరిచయం చేస్తాను. అభ్యుదయ సాహిత్యం తెలుగు సాహిత్యరంగంలోకి విస్తారమైన చర్చలోకి వచ్చిన భావన వాస్తవికత. ఇదే భావన భారతీయ సాహిత్యంలో భిన్నమైన పేర్లతో కొనసాగుతున్న విషయం సాహిత్యకారులకు విధితమే. మార్క్సిస్టు కళాసిద్ధాంతాల వెలుగులో రచయిత సిధారెడ్డి వాస్తవికతకు ఉన్న సైద్ధాంతిస్థాయిని చర్చించి సంప్రదాయ సాహిత్యరంగంపై తిరుగుబాటుగా దానిని విశ్లేంచిన తీరు తెలుగు సాహిత్యరంగంలోనే విశిష్ఠమైన ప్రయత్నం. పారిశ్రామిక విప్లవం తర్వాత సాహిత్య కళారంగాల్లోకి హతువు పునాదిగా పెట్టుబడిదారీ వర్గాలు, కష్టజీవుల మధ్య జరిగిన సంఘర్షణలోంచి, భౌతిక పరిస్థితుల భూమికగా వాస్తవికత రూపుదిద్దుకున్న తీరును విశ్లేషించిన పుస్తకమిది. వేద కాలం నుంచి మొదలుపెడితే భారతదేశ సాహ్యితకళారంగాల్లో వాస్తవికతను అలంకారికలు నిర్వచించని తీరు రచయిత విశ్లేషించారు. ఉత్పత్తి పునాదిగా అందులో సంఘర్షణ భూమికలో వాస్తవికత రాజుకున్న తీరును చర్చిచారు.4వ గ్రంథం 'శ్రీశ్రీ కవిత్వము మనో విశ్లేషానాత్మక పరిశీలనము': రచయిత దేవరాజు కృష్ణమరాజు, వెలువడిన కాలం 1999, ఈ ముగ్గురు రచయితలు పూర్తిగా తెలంగాణ వాసులు. తెలుగు సాహిత్యంలో ఐరోపా కేంద్రంగా వెలుగుచూసిన మనస్తత్వ శాస్త్రాన్ని అన్వయిస్తూ వెలువడిన పరిశోధనా గ్రంథంగా ఈ పుస్తకానికి ప్రాధాన్యం ఉన్నది. భారతీయ కావ్య తత్వవిచారంలో కొన్ని చర్చనీయాంశాలను వివరిస్తూ శ్రీశ్రీ మహా ప్రస్థాన గేయాలకు మనస్తత్వ శాస్త్రాన్ని అన్వయించడం ఈ పుస్తకంలో ముఖమైంది. ఫ్రెంచి మహాకవి బాద్లేర్, కథానికా రచయిత గేడి ముపాసా, అమెరికన్ రచయిత ఎడ్గార్ ఎలెన్ పోలకు ఉన్న సారూప్యతలను విశ్లేషించడం ఒక ముఖ్య అంశం.

# ఆత్మకు మట్టి అంటకూడదు!



మనిషిని మహాత్ముడిని చేసే ప్రయత్నమే రామకృష్ణ పరమహంస ఉన్నన్నాళ్లూ చేశారు. రక్తమాంస శరీరులమైన మనం పరమాత్మకు ఎలా దగ్గరవ్వాలన్న మార్గాన్ని ఆయన అన్వేషించి మనకు అందించారు. మనిషి ఉన్నత స్థితిని పొందేందుకు ఎలా ఆలోచించాలి, దానికి అనుగుణమైన ఆచరణ ఎలా చేయాలన్నదీ గురువుగా ఆయన నిర్దేశించారు.మనిషిని మహాత్ముడిని చేసే ప్రయత్నమే రామకృష్ణ పరమహంస ఉన్నన్నాళ్లూ చేశారు. రక్తమాంస శరీరులమైన మనం పరమాత్మకు ఎలా దగ్గరవ్వాలన్న మార్గాన్ని ఆయన అన్వేషించి మనకు అందించారు. మనిషి ఉన్నత స్థితిని పొందేందుకు ఎలా ఆలోచించాలి, దానికి అనుగుణమైన ఆచరణ ఎలా చేయాలన్నదీ గురువుగా ఆయన నిర్దేశించారు. పుట్టుక తర్వాతి అవస్థలు, మనల్ని మనం రూపుదిద్దుకోవడం గురించి ఓ సందర్భంలో పరమహంస ఇలా చెబుతారు. 'తల్లి కడుపులో ఉన్నప్పుడు యోగావస్థలో ఉన్నాను. బయటికి రాగానే మంత్రసాని నా బొడ్డుతాడు తెంపేసింది. కానీ ఈ ప్రపంచమనే మాయావరణంలో చిక్కుకున్నాను.మరి దీన్ని తెంచడం ఎలా? కాంత, కాంచనాలు ఇక్కడి అత్యంత ఆకర్షణలు. ఆ రెండు మాయలనుంచి దూరం కాగలిగితేనే యోగం సిద్ధిస్తుంది. పరమాత్మ అనే అయస్కాంతం మనిషి అనే సూదిని ఆకర్షించాలంటే, ఆ వ్యక్తిలోని ఆత్మకు మట్టి అంటుకుని ఉండకూడదు. ఎప్పుడైతే భగవంతుడి కోసం మనం పరితపించి కన్నీరు కారుస్తామో అప్పుడా మట్టి కరిగి పోతుంది. అలాంటి శుద్ధమైన ఆత్మను అయస్కాంతం ఆకర్షిస్తుంది.నిజానికి భగవంతుడు అందరిలోనూ ప్రభవిల్లుతుంటాడు. లౌకికమైన జీవితం గడిపేవారిలో ఆ ప్రకాశం మట్టితో కప్పి ఉంటుంది. అలాంటి జీవితంలో ఉండే జ్ఞాని మట్టి ముద్దలా దర్శనమిస్తాడు. కానీ వాళ్ల అంతరంగాన్ని కూడా అన్వేషించగలిగితే మంచి గురువు లభిస్తాడు.'

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 05 - 03 - 2025

# త్వరలో దేశీయ మార్కెట్‌లోకి 'షావోమీ 15', 'షావోమీ 15 అల్ట్రా'

'షావోమీ 15', 'షావోమీ 15 అల్ట్రా' ఫోన్ల లాంచ్ డేట్ ప్రకటించిన కంపెనీ




భారత మార్కెట్‌ల్లోకి త్వరలోనే 'షావోమీ 15', 'షావోమీ 15 అల్ట్రా' మోడల్ స్మార్ట్‌ఫోన్లు ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఈ నెలలోనే వీటిని రిలీజ్ చేయనున్నట్లు కంపెనీ అధికారికంగా వెల్లడించింది. బార్సిలోనాలో (మొబైల్ వరల్డ్ కాంగ్రెస్) 2025 ఈవెంట్‌కి ముందుగా ఎంపిక చేసిన ప్రపంచ మార్కెట్‌లలో 15 సిరీస్ ప్రవేశపెట్టిన కొన్ని గంటల తర్వాత భారత్?లో లాంఛ్ డేట్‌ను ప్రకటించింది.ఈ సిరీస్ స్టాండర్డ్ మోడల్ గతేడాది అక్టోబర్?లో చైనాలో 'షావోమీ 15 ప్రో' మోడల్?తో పాటు ప్రారంభమైంది. ఇది చైనా-ఎక్స్‌క్లూజివ్ డివైజ్‌గా కొనసాగుతోంది. ఇక కంపెనీ ఈ సిరీస్?లో 'షావోమీ 15 అల్ట్రా' మోడల్?ను కూడా ఇటీవలే అంటే ఫిబ్రవరి 28న చైనాలో ఆవిష్కరించింది.షావోమీ 15, షావోమీ 15 అల్ట్రా ఇండియా లాంఛ్ డేట్ ఫిక్స్: షావోమీ ఇండియా వీటి రిలీజ్?పై తన అధికారిక ఎక్స్ అకౌంట్?లో పోస్ట్? చేసింది. ఆ పోస్ట్? ద్వారా 'షావోమీ 15', 'షావోమీ 15 అల్ట్రా' మోడల్స్?ను మార్చి 11న మధ్యాహ్నం 12 గంటలకు లాంఛ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పోస్ట్‌లో అల్ట్రా మోడల్‌ను సిల్వర్ క్రోమ్ కలర్ ఆప్షన్‌లో ప్రదర్శించగా, స్టాండర్డ్ మోడల్ బ్రైట్ సిల్వర్ కలర్‌వేను కలిగి ఉంది.'షావోమీ 15' గ్లోబల్ వేరియంట్ స్పెసిఫికేషన్లు: 'షావోమీ 15' స్మార్ట్‌ఫోన్ ఇండియా-స్పెసిఫిక్ స్పెసిఫికేషన్లు గ్లోబల్ వేరియంట్ లాగానే ఉంటాయని పుకార్లు ఉన్నప్పటికీ, కంపెనీ ఇప్పటివరకు వాటిని ధృవీకరించలేదు. గ్లోబల్ మోడల్ 120 వరకు రిఫ్రెష్ రేట్‌తో 6.36-అంగుళాల 8 స్క్రీన్‌ను కలిగి ఉంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్?ను అమర్చారు. ఇది 16 వరకు అండ్ 14.0 ఇన్-బిల్ట్ స్టోరేజీతో వచ్చింది.ఈ స్మార్ట్‌ఫోన్ గ్లోబల్ వేరియంట్ లైకా-బ్రాండెడ్ ట్రిపుల్ రియర్ సెటప్‌ను కలిగి ఉంది. దీనిలో 50-మెగాపిక్సెల్ సెన్సార్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ 50-మెగాపిక్సెల్ టెలిఫొటో కెమెరా, 50-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ యాంగిల్ షూటర్ ఉన్నాయి. దీని ముందు భాగంలో ఇది సెల్ఫీలు, వీడియో కాల్‌ల కోసం 32-మెగాపిక్సెల్ కెమెరాను కలిగి ఉంది.ఇది 5,240 బ్యాటరీతో పాటు 90 వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, అలాగే 50 వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. దీని చైనీస్ వేరియంట్ ఆండ్రాయిడ్ 15-బేస్డ్ హైపర్‌ఓఎస్ 2 ఆపరేటింగ్ సిస్టమ్‌పై నడుస్తుంది.'షావోమీ 15 అల్ట్రా' గ్లోబల్ వేరియంట్ స్పెసిఫికేషన్లు: మార్చి 2 (ఆదివారం) ఎంపిక చేసిన ప్రపంచ మార్కెట్లలో ప్రారంభించిన ఈ ఫోన్ 120 రిఫ్రెష్ రేట్‌తో 6.73-అంగుళాల క్వాడ్ కర్వ్డ్ స్క్రీన్‌ను కలిగి ఉంది. ఇది 16 వరకు అండ్ 512 వరకు 4.1 ఇన్-బిల్ట్ స్టోరేజీతో అదే స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుంది.ఇక ఈ అల్ట్రా మోడల్ గ్లోబల్ వెర్షన్ లైకా బ్రాండెడ్ క్వాడ్ రియర్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంటుంది. దీని కెమెరా మాడ్యూల్ 1-అంగుళం టైప్ -900 సెన్సార్‌తో 50-మెగాపిక్సెల్ ప్రైమరీ షూటర్, 50-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ సెన్సార్, 3 ఆప్టికల్ జూమ్‌తో 50-మెగాపిక్సెల్ సోనీ 858 టెలిఫోటో కెమెరా అండ్ 4.3 ఆప్టికల్ జూమ్‌తో 200-మెగాపిక్సెల్ 9 పెరిస్కోప్ టెలిఫోటో కెమెరాను కలిగి ఉంది. వీటితో పాటు సెల్ఫీలు అండ్ వీడియో కాల్‌ల కోసం దీని ముందు భాగంలో 32-మెగాపిక్సెల్ కెమెరా ఉంది.ఈ ఫోన్ 5,410 బ్యాటరీతో 90 వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 80 వైర్‌లెస్ ఛార్జింగ్?కు సపోర్ట్ చేస్తుంది. ఇది డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్సీ కోసం 68 రేటింగ్‌ను కూడా కలిగి ఉంది.

# అతిపెద్ద బ్యాటరీతో 'వివో T4X 5+!

## రూ. 15,000 కంటే తక్కువ ధరకే!



వివో ఎట్టకేలకూ భారత్?లో తన 'వివో T4X 5+' స్మార్ట్‌ఫోన్ లాంఛ్ తేదీని ప్రకటించింది. అంతేకాక ఈ అప్ కమింగ్ ఫోన్‌లోని ముఖ్యమైన కొన్ని ఫీచర్లను, ప్రైస్ రేంజ్?ను కూడా టీజ్ చేసింది. అదనంగా ఈ ఫోన్ డిస్‌ప్లే, ప్రాసెసర్, కెమెరా, బిల్డ్ వివరాలతో పాటు దీని అనేక ఇతర స్పెసిఫికేషన్లు ఆన్?లైన్?లో లీక్ అయ్యాయి.

ఫ్లిప్‌కార్ట్ ఈ అప్‌కమింగ్ 'వివో T4X 5+' ఫోన్‌లోని ముఖ్యమైన ఫీచర్లను షోకేజ్ చేసేందుకు ప్రత్యేక పేజీని క్రియేట్ చేసింది. ఈ హ్యాండ్‌సెట్ భారత్‌లో 6,000 బ్యాటరీతో ప్రారంభించిన 'వివో T4X 5+ స్మార్ట్‌ఫోన్‌కు సక్సెసర్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. ముఖ్యంగా ఈ అప్?కమింగ్ 'T4X 5+' స్మార్ట్‌ఫోన్ దాని సెగ్మెంట్?లో అతిపెద్ద బ్యాటరీని కలిగి ఉంటుందని కంపెనీ పేర్కొంది.లాంఛ్ ఎప్పుడంటే కంపెనీ ఒక పత్రికా ప్రకటనలో తన 'వివో T4X 5+ఫోన్ భారతదేశంలో మార్చి 5, 2025న మధ్యాహ్నం 12 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు కన్ఫార్మ్ చేసింది. దీని లాంఛ్ తర్వాత ఇది భారతదేశంలో ఫ్లిప్‌కార్ట్, వివో ఈ-స్టోర్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌ల ద్వారా సేల్?కి అందుబాటులో ఉండనుంది.

**కలర్ ఆప్షన్స్:** ఆన్‌లైన్‌లో షేర్ చేసిన ప్రమోషనల్ పోస్టర్‌లో ఈ అప్ కమింగ్ స్మార్ట్‌ఫోన్ పర్పుల్ అండ్ బ్లూ కలర్స్?లో కన్పిస్తుంది. మరోవైపు ఇది ఫ్రోంటో పర్పుల్, మెరైన్ బ్లూ కలర్ ఆప్షన్లతో రానున్నట్లు లీక్స్ వెలువడ్డాయి.వివో T4X 5+ అంచనా స్పెసిఫికేషన్లు: ఈ ఫోన్ 1080 2408 పిక్సెల్స్ రిజల్యూషన్, 120 రిఫ్రెష్ రేట్, 1000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో 6.78-అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉండొచ్చు. ఈ డివైజ్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుందని సమాచారం. ఇక కంపెనీ దీన్ని 6అండ్ 128 ఇంటర్నల్ స్టోరేజ్‌తో తీసుకురావచ్చు. దీన్ని 1 వరకు పెంచుకోవచ్చని తెలుస్తోంది.ఇక కెమెరా విషయానికి వస్తే ఈ ఫోన్ డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌తో రావొచ్చు. ఇందులో 50 ప్రైమరీ రియర్ కెమెరా, 2 డెప్త్ సెన్సార్ ఉండొచ్చు. ఈ డివైజ్ 6,500 బ్యాటరీతో 44ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్?తో వస్తుంది. వీటితో పాటు ఈ అప్?కమింగ్ స్మార్ట్‌ఫోన్ ఎరేస్, ఫోటో ఎన్‌హాన్స్, డాక్యుమెంట్ వంటి ఫీచర్‌లను కలిగి ఉండొచ్చు. అంతేకాక ఇది మిలిటరీ గ్రేడ్ డ్యూరబిలిటీ, బ్లాస్టర్‌ను కూడా కలిగి ఉంటుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు.

**ధర:** వివో భారత మార్కెట్‌లో వివో %4ఇ 5+% ధరను రూ. 15,000 కంటే తక్కువగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక దీని మునుపటి వివో %3ఇ 5+% ఫోన్ ధర 128%+దీ% స్టోరేజ్ కాన్ఫిగరేషన్?లో రూ. 12,499 నుంచి ప్రారంభమైంది.

# లెనోవా నుంచి ఎండతో పనిచేసే ల్యాప్‌టాప్


### 2025 స్పెషల్ ప్రొడక్ట్స్ లిస్ట్ ఇదే!

### 2025లో అదిరే డివైజ్‌లను ప్రదర్శించిన లెనోవా- పూర్తి వివరాలు మీకోసం!



టెక్ పరిశ్రమలో అతిపెద్ద ఈవెంట్?లలో ఒకటైన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు పాల్గొని తమ అనేక ప్రత్యేకమైన, వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తున్నాయి. ఇక ఈ ఏడాది ఈవెంట్?లో తన వినూత్న ల్యాప్‌టాప్‌లు, ఇతర ఉత్పత్తుల పూర్తి పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించిన ఈ కంపెనీల జాబితాలో లెనోవా పేరు కూడా ఉంది. ఈ సందర్భంగా 2025లో ప్రదర్శించిన లెనోవా కొత్త ఉత్పత్తుల వివరాలు మీకోసం.

**1.** మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2025లో లెనోవో ప్రవేశపెట్టిన అన్ని ఉత్పత్తులలో అత్యంత ప్రత్యేకమైనది ఈ యోగా సోలార్ కాన్సెప్ట్. ఇది సూర్యకాంతితో నడిచే ల్యాప్‌టాప్. కంపెనీ ప్రత్యేకంగా ఇండోర్ ప్రదేశాలలోనే కాకుండా ఇంటి బయట, పార్కులో, రోడ్డు మీద, స్టేషన్ లేదా అలాంటి మరేదైనా ఇతర బహిరంగ ప్రదేశాలలో కూడా పని చేయాలనుకునే వారి కోసం పరిచయం చేసింది.ఈ పీసీలో 24% కంటే ఎక్కువ సౌరశక్తిని సమర్థవంతంగా మార్చగల సోలార్ ప్యానెల్ ఉంది. దీంతో ఈ ల్యాప్‌టాప్‌ను సూర్యకాంతి ఉపయోగించి ఛార్జ్ చేయొచ్చు. లెనోవా నుంచి వచ్చిన ఈ సౌరశక్తితో పనిచేసే బరువు కూడా చాలా తక్కువగా ఉంటుంది. దీని బరువు కేవలం 1.22 కిలోలు మాత్రమే. ఇక దీని మందం కేవలం 15 మిమీ. దీంతో ఈ ల్యాప్‌టాప్ చాలా సన్నగా, తేలికగా ఉండటంతో దీన్ని ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లొచ్చు.



**2.** లెనోవా ఈ ల్యాప్‌టాప్‌ను కూడా మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టింది. కంపెనీ దీన్ని ప్రత్యేకంగా హై పెర్ఫార్మెన్స్ మైండ్? క్రియేటర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది. ఇది ప్రాసెసర్ కోసం ఇంటెల్ కోర్ అల్ట్రా చిప్‌సెట్, గ్రాఫిక్స్ కోసం కలిగి ఉంది. ఇది దీనికి అడ్వాన్స్డ్ కేపబిలిటీ, అద్భుతమైన డిస్‌ప్లే టెక్నాలజీ, గ్రేట్ ప్రాసెసింగ్ పవర్‌ను ఇస్తుంది. ఇది కాకుండా ఈ ల్యాప్‌టాప్‌లో కంపెనీ 3.2 రిజల్యూషన్‌తో డిస్‌ప్లేను అందించింది. ఇది రంగులను చాలా వాస్తవిక పద్ధతి చూపిస్తుంది. దీంతో ఈ ల్యాప్‌టాప్ క్రియేటర్లకు చాలా ప్రత్యేకంగా ఉంటుంది.

**3.** ఈ యోగా ప్రో 7ఆరా ఎడిషన్ డిస్?ప్లే పరిమాణం 14 అంగుళాలు. ఇది 32 డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్‌తో వస్తుంది. దీంతో ఈ ల్యాప్‌టాప్‌తో క్రియేటివ్ వర్క్?ను మరింత సులభంగా, మెరుగ్గా చేయొచ్చని లెనోవా పేర్కొంది. ఇక కంపెనీ దీనిలో లెనోవా ఎక్స్ పవర్ టెక్నాలజీని ఉపయోగించింది. ఇది ల్యాప్‌టాప్ పనితీరును ఆప్టిమైజ్ చేస్తుంది. దీంతో ఈ ల్యాప్‌టాప్‌లో పనిచేస్తున్నప్పుడు చాలా క్వైట్ అండ్ ఫాస్ట్?గా వర్క్ నడుస్తుంది.



**4.** లెనోవా మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2025లో యోగా ప్రో 7 ను కూడా విడుదల చేసింది. దీని డిస్‌ప్లే పరిమాణం 14 అంగుళాలు. ఈ ల్యాప్‌టాప్ రైజెన్ ప్రాసెసర్‌పై నడుస్తుంది. దీని కారణంగా వినియోగదారులు దానిపై వర్క్‌ను వేగంగా చేయగలరు. ఈ ల్యాప్‌టాప్‌లో కంపెనీ 3డిస్‌ప్లే, 50 అందించింది. ఇది క్రియేటర్లకు తమ ఆర్ట్?కు మెరుగైన కలర్స్ అండ్ షార్ప్‌నెస్‌ను ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుంది. ఈ ల్యాప్‌టాప్ ముఖ్యంగా హై-పెర్ఫార్మెన్స్ ఉన్న ల్యాప్‌టాప్ అవసరమైన వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని కంపెనీ తెలిపింది.

**5.** ఈ టెక్ ఈవెంట్‌లో లెనోవా యోగా స్లిమ్ 7ను కూడా పరిచయం చేసింది. దీని డిస్?ప్లే పరిమాణం 14 అంగుళాలు. ఇది లైట్‌వెయిట్ అండ్ పోర్టబుల్ ల్యాప్‌టాప్. దీనిలో కంపెనీ 22.5 గంటల బ్యాటరీ లైఫ్‌ను క్లెయిమ్ చేసింది. ఈ ల్యాప్‌టాప్‌లో కంపెనీ ప్రాసెసర్ కోసం రైజెన్ చిప్‌సెట్‌ను ఉపయోగించింది. ఇది కాకుండా ఇది 2.8 రిజల్యూషన్‌తో డిస్‌ప్లేని కలిగి ఉంది. ఇది క్రియేటర్లకు గ్రేట్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. తమ క్రియేటివిటీని త్వరగా ప్రపంచానికి చేరువ చేయాలనుకునే వారికి ఈ ల్యాప్‌టాప్ ప్రత్యేకంగా ఉంటుందని కంపెనీ చెబుతోంది.

**6.** లెనోవా యోగా 7 అనేది టూ-ఇన్-వన్ ల్యాప్‌టాప్. దీన్ని కంపెనీ రెండు స్క్రీన్ సైజులలో ప్రవేశపెట్టింది. ఈ ల్యాప్‌టాప్ 360డీ డిజైన్‌తో వస్తుంది. దీన్ని టాబ్లెట్, టెంట్ లేదా ల్యాప్‌టాప్ మౌంట్‌గా ఉపయోగించొచ్చు. ఇక కంపెనీ ఇందులో ప్రాసెసర్ కోసం రైజెన్ చిప్‌సెట్?ను అమర్చింది. దీనికి 50 ఉంది. ఈ ప్రాసెసర్ అండ్ గ్రాఫిక్స్?తో ఈ ల్యాప్‌టాప్ వినియోగదారులకు గ్రేట్ ఎక్స్?పీరియన్స్?ను ఇస్తుందని కంపెనీ పేర్కొంది.

**7.** మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2025లో లెనోవో విడుదల చేసిన ల్యాప్‌టాప్‌లలో ఐడియాప్యాడ్ స్లిమ్ 3 కూడా ఉంది. ఇది ఫీచర్లతో వస్తుంది. ఇది స్మార్ట్ అండ్ పోర్టబుల్ ల్యాప్‌టాప్. ఇది ప్రాసెసర్ కోసం స్నాప్‌డ్రాగన్ చిప్‌సెట్, 45 ఉపయోగిస్తుంది. దీంతో ఈ ల్యాప్‌టాప్ చాలా వేగంగా పనిచేయడమే కాకుండా ఖచ్చితమైన ఫలితాలను ఇస్తుంది. దీనిలో కంపెనీ ఒక పెద్ద బ్యాటరీని అందించింది. దీని డ్యూరబిలిటీ స్టాండర్డ్ ప్రకారం ఉంటుంది. దీంతో ఇది ఎక్కువ కాలం పాటు మన్నికను ఇస్తుంది.

**8.** ఈ జాబితాలోని లెనోవా ఐడియాప్యాడ్ ప్రో 5 అండ్ స్లిమ్ 5 రెండూ ప్రొఫెషనల్స్, విద్యార్థులకు బెస్ట్ ఆప్షన్లు. వీటిలో ప్రాసెసర్ కోసం రైజెన్ చిప్‌సెట్ అందించారు. ఇది ప్రాసెసింగ్‌ను వేగవంతం చేస్తుంది. ఐడియాప్యాడ్ ప్రో 5 లో గ్రాఫిక్స్ కోసం డిస్క్రీట్ ఉపయోగించారు. దీనిలో హెవీ గ్రాఫిక్స్ వర్క్ కూడా చాలా తక్కువ సమయంలో చక్కగా పూర్తవుతుంది.

**9.** స్పెయిన్‌లోని బార్సిలోనాలో ప్రారంభమైన ఈ టెక్ ఈవెంట్‌లో లెనోవా యోగా సోలార్ పవర్ కిట్ అనే సోలార్ ప్యానెల్‌ను కూడా ప్రవేశపెట్టింది. వినియోగదారులు దీనిని తమ బ్యాగ్ లేదా టెంట్‌కు అటాచ్ చేసుకోవచ్చు. ఈ సోలార్ ప్యానెల్ సౌరశక్తిని విద్యుత్ శక్తిగా మారుస్తుంది. తద్వారా దీనితో మీ పరికరాలను ఛార్జ్ చేసుకోవచ్చు. ఇది ముఖ్యంగా ఆఫ్-గ్రిడ్, అవుట్‌డోర్‌లలో పనిచేసే వారికి బాగా ఉపయోగపడుతుంది.

**10.** లెనోవా కంపెనీ నుంచి వచ్చిన కొత్త టెక్నాలజీ అయిన డిస్‌ప్లేను కూడా ప్రవేశపెట్టింది. ఇది (న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్) తో వస్తుంది. ఈ డిస్‌ప్లేను ఫీచర్లతో సన్నద్ధం చేస్తుంది. ఈ కారణంగా ఫీచర్లు అందుబాటులో లేని ల్యాప్‌టాప్‌లలో కూడా ఇది ఫెసిలిటీని అందిస్తుంది. ఈ డిస్‌ప్లే యూజర్ మూమెంట్స్?ను ట్రాక్ చేస్తుంది. ఈ స్క్రీన్ యాంగిల్‌ను ఆటోమేటిక్‌గా అడ్జస్ట్ చేస్తుంది.

**11.** స్టిక్‌ను కూడా విడుదల చేసింది. ఇది కొత్త ప్లగ్-ఇన్ డివైజ్. ఇది పాత ల్యాప్‌టాప్‌లకు కూడా ఫీచర్లను అందిస్తుంది. దీనికి 32 అమర్చారు. దీంతో డిఫాల్ట్‌గా ఫీచర్లు అందుబాటులో లేని ల్యాప్‌టాప్‌లలో కూడా ఫీచర్లను ఉపయోగించొచ్చు. దీన్ని పోర్ట్‌కి కనెక్ట్ చేయొచ్చు. తద్వారా మీరు మీ ఎన్‌హాన్స్డ్ గ్రాఫిక్స్, లోకల్ ఉపయోగించొచ్చు.

**12.** మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2025లో లెనోవా, దాని సబ్-బ్రాండ్ మోటరోలా స్మార్ట్ కనెక్ట్‌ను మరింత స్మార్ట్‌గా మార్చాయి. ఇది ఇప్పుడు ఫీచర్లతో వస్తుంది. దీని సహాయంతో పరికరాల మధ్య డేటా షేరింగ్, కంట్రోల్ సులభతరం అవుతుంది. ఇప్పుడు యూజర్లు తమ స్మార్ట్‌ఫోన్ నుంచి ల్యాప్‌టాప్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా డేటాను షేర్ చేసుకోవచ్చు. లెనోవా ఈ స్మార్ట్ కనెక్ట్ ఫీచర్‌తో యూజర్లు తమ రోజువారీ పనిని చేసుకోవడం సులభతరం అవటం మాత్రమే కాకుండా చాలావరకు పనులు తక్కువ సమయంలోనే పూర్తవుతాయి.

# మీ ఇన్‌బాక్స్‌లో చెత్త మెయిల్స్ డెలీట్ చేయట్లేదా

### మీకు, మీ ఫ్యామిలీకి చాలా ప్రమాదం


### రోజూ జంక్ మెయిల్స్ క్లీన్ చేయడం అలవాటు చేసుకోండి

### లేదంటే ప్రపంచానికి తీవ్ర నష్టం

స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ-మెయిల్ అకౌంట్ ఉంటుంది. ఇన్ బాక్స్‌లోకి నిత్యం పదుల సంఖ్యలో మెయిల్స్ వచ్చి పడుతూ ఉంటాయి. చాలా మందికి అందులో అవసరమైనవి రెండు, మూడుకు మించి ఉండవు.. మిగిలినవి మొత్తం స్పామ్, జంక్ మెయిల్స్ మాత్రమే ఉంటాయి. కానీ, వీటిని చాలా మంది డెలిట్ చేయరు. అసలు ఇన్ బాక్స్ ఓపెన్ చేయని వారు ఎంతో మంది! కేవలం, ఇలా అవసరం లేని మెయిల్స్ డెలీట్ చేయకుండా ఉండడం వల్ల, మీరు ఈ ప్రపంచాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్నారని తెలుసా మీ ఆరోగ్యం, మీ ఫ్యామిలీ ఆరోగ్యం, ఈ భూమి హెల్త్‌ను దెబ్బ తీస్తున్నారని మీకు తెలుసా ఆ వివరాలు తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.ప్రపంచ వ్యాప్తంగా కేవలం జీమెయిల్ వినియోగదారులే 1.8 బిలియన్ మెంబర్స్ ఉన్నారని అంచనా. ఇతర ఈ-మెయిల్ అకౌంట్స్ అన్నీ కూడా కలుపుకుంటే సుమారు 7.9 బిలియన్ అకౌంట్స్ ఉన్నాయట. ఈ అకౌంట్స్‌లో దాదాపు 1.5 బిలియన్ ఫేక్ అకౌంట్స్ కావొచ్చు. లేదంటే అడిషనల్ అకౌంట్ కావొచ్చు. ఒక అంచనా ప్రకారం 4.37 బిలియన్ అకౌంట్స్ యాక్టివ్‌గా ఉన్నాయట.

**స్టోరేజ్ :**

మన ఇన్ బాక్స్ ఎన్ని రోజులు, ఎన్ని సంవత్సరాల తర్వాత ఓపెన్ చేసినా, అందులోని మెయిల్స్ అలాగే ఉంటాయి. అలా ఉన్నాయంటే, వాటిని ఎవరో ఎక్కడో స్టోర్ చేస్తున్నారని అర్థం. అలా




స్టోర్ చేసేవాటినే "డేటా సెంటర్స్" అంటారు. ఈ డేటా సెంటర్స్ విద్యుత్, వాటర్ అధికంగా వినియోగిస్తాయి. 2022లో అంతర్జాతీయ శక్తి సంస్థ నివేదిక ప్రకారం వరల్డ్ డేటా సెంటర్ పవర్ డిమాండ్ సుమారు 460 టెరావాట్స్. కొన్ని అంచనాల ప్రకారం ఈ పవర్? డిమాండ్ 2028 నాటికి ఏకంగా 1,000 టెరా వాట్‌కు చేరే అవకాశం ఉందట.సర్వర్ ఆపరేషన్స్, కూలింగ్ వ్యవస్థలు, నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం డేటా సెంటర్లు భారీగా విద్యుత్ వినియోగిస్తాయి. ప్రపంచం వాడుతున్న మొత్తం కరెంట్?లో ఇది సుమారు 2-3% ఉంటుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా కరెంటు తయారీలో బొగ్గు నుంచే సుమారు 36 శాతం ఉత్పత్తి అవుతోంది. సహజవాయువు ద్వారా 23 శాతం తయారవుతోంది. అంటే దాదాపు 60 శాతం ఈ రెండు మార్గాల ద్వారానే పవర్ ఉత్పత్తి అవుతోంది. వీటిని మండించడం ద్వారా వాతావరణంలో కాలుష్యం తీవ్రస్థాయిలో కలుస్తోంది.

**ఒక స్పామ్ మెయిల్ వల్ల :**

ఒక స్పామ్ మెయిల్ వల్ల 0.3 గ్రాముల కార్బన్ డైయాక్సైడ్ ఉత్పత్తి అవుతుందట. ప్రపంచం మొత్తం మీద ప్రతి రోజూ మెయిల్స్ 376.5 బిలియన్స్ షేర్? అవుతూ ఉంటాయట. ఒక్క మెయిల్ యావరేజ్ 50 కేబీ అనుకున్నా కూడా కొన్ని కొన్ని లక్షల జీబీల డేటా అవుతుంది. దీన్ని స్టోర్ చేయడానికి మిలియన్ల కిలో వాట్స్ పవర్ ఖర్చు అవుతుంది. ఆ పవర్ వాడకం ద్వారా కొన్ని వేల టన్నుల కార్బన్? ఉత్పత్తి అవుతుంది. పర్యావరణంతోపాటు ప్రాణుల ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బ తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆ కాలుష్యం మధ్యనే మనం, మన ఫ్యామిలీ, ప్రపంచం మొత్తం బతుకుతోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం వాయు కాలుష్యం కారణంగా ప్రతి ఏటా 6.7 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో మనవాళ్లు కూడా ఉండొచ్చు! శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్న గ్లోబల్ వార్మింగ్?కు ప్రధాన కారణం కాలుష్యమే. దానివల్ల హిమాలయాల నుంచి గ్రీన్ లాండ్ దాకా మంచు కరిగిపోయి, మొత్తం వాతావరణ సమతుల్యమే దెబ్బతింటోందని చెబుతున్నారు. ఇంతటి నష్టానికి మీ ఇన్‌బాక్స్‌లోని అన్ వాంటెడ్ మెయిల్ కూడా కారణం అవుతోంది! దానిమీద జస్ట్ డెలీట్ బటన్ ప్రెస్ చేయకపోవడం వల్ల మీరూ కారకులుగా నిలుస్తున్నారు.ఒక్క ఈ-మెయిల్? వల్ల ఎంత నష్టం జరుగుతుందో అర్థమైంది కదా? అందుకే, ఇక నుంచి తప్పకుండా రోజుకు రెండు సార్లు మీ ఇన్? బాక్స్?ను చెక్? చేయండి. పొద్దున ఒకసారి, రాత్రి పడుకోబోయే ముందు మరొకసారి. అవసరం లేని మెయిల్స్ అన్నీ డెలీట్ చేసేయండి. ఆ తర్వాత రిసైకిల్ బిన్? కూడా క్లీన్ చేయండి. పర్యావరణ మేలు కోసం, మన కుటుంబ, ప్రపంచ ఆరోగ్యం కోసం ఇవాళ్టి నుంచే మొదలు పెట్టండి.

# సైబర్ నేరం జరిగిందా? గంటలోపే ఇలా ఫిర్యాదు చేయండి

### మాయమాటలు చెప్పి డబ్బు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లు


### నగదు రికవరీకి మొదట గంట కీలకం అంటున్న సైబర్ పోలీసులు

### పలు పోలీసుల సూచనలు

తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్నారు. పలానా బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని ఓటీపీ చెప్పాలని, బహుమతులు గెలుచుకున్నారని అవి చూడాలంటే ఈ లింక్ క్లిక్ చేయాలని, మీ అకౌంట్లో డబ్బులు పంపించామని చూసుకోమని, ఇలా అనేక విధాలుగా మోసగించి రూ.కోట్లు దోచేస్తున్నారు సైబర్ నేరగాళ్లు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఇలువంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అవగాహన లేని వారే కాదు, విద్యావంతులూ మోసపోతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. సైబర్ నేరగాళ్ల బారిన పడినప్పుడు గంటలోపు మేల్కొంటే సాధ్యమైనంత వరకు ప్రమాదం నుంచి బయటపడవచ్చని సైబర్ క్రైం పోలీసులు అంటున్నారు. ఆలోపు నేరగాళ్లు నగదు విత్? డ్రా చేసుకుంటే మాత్రం తిరిగి రప్పించడం కష్టం అవుతుందని అంటున్నారు.

## ఎలా ఫిర్యాదు చేయాలంటే

https:cybercrime.gov.in పోర్టల్‌ను క్లిక్ చేయాలి.హెూం పేజీలోకి వెళ్లి ఫైల్ ఏ కంప్లైంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.అక్కడ కొన్ని నియమాలు, నిబంధనలు, సూచనలు పూర్తిగా చదవాలి.రిపోర్ట్ అదర్ సైబర్ క్రైం బటన్‌పై క్లిక్ చేస్తే, తరువాత సిటిజన్ లాగిన్ ఆప్షన్ సెలెక్ట్ చేసి పేరు, ఈ-మెయిల్, ఫోన్ నంబర్ తదితరాలు నమోదు చేయాలి.రిజిస్టరు ఫోన్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేసిన అనంతరం క్యాప్చర్ కోడ్ పొందుపరచాలి. తరువాత పేజీలోకి వెళ్తుంది. సైబర్ నేరం గురించి పూర్తిగా వివరించాలి. అక్కడ సెక్షన్లుగా విభజించి ఉంటుంది. సాధారణ వివరాలు, సైబర్ నేరానికి సంబంధించి వివరాలు, ప్రివ్యూ అని ఉంటాయి.ప్రతి సెక్షన్‌లో అడిగిన వివరాలు నమోదు చేస్తూ ప్రక్రియను పూర్తి



చేయాలి. 3 సెక్షన్లు పూర్తి అయ్యాక ప్రివ్యూ పరిశీలించాలి.అన్ని వివరాలు సక్రమంగా ఉంటే సబ్మిట్ చేయాలి. తరువాత ఘటన ఎలా జరిగిందో పూర్తిగా వివరించాలి. సైబర్ నేరానికి సంబంధించిన స్క్రీన్ షాట్లు అకౌంట్ లావాదేవీలు వంటి ఆధారాలు, సాక్ష్యాలు అందులో జత చేయాలి.అన్ని మరోసారి పరిశీలించి సబ్మిట్ చేస్తే కన్ఫర్మేషన్ సమాచారం వస్తుంది. కంప్లైంట్ ఐడీతో పాటు ఇతర వివరాలు ఈ-మెయిల్ ఐడీకి వచ్చేస్తాయి. ఆ తరువాత అధికారులు దర్యాప్తు మొదలుపెడతారు.ఫిర్యాదు చేయడం ఆలస్యం అయితే దుండగులు వేరు వేరు అకౌంట్‌ల్లోకి డబ్బు బదిలీ చేస్తారు. లేకుంటే క్రిప్టో కరెన్సీగా ఆపై డాలర్లుగా మార్చుకునే అవకాశం ఉంది.

## వెంటనే 1930కి ఫోన్ చేస్తే

1930 కాల్ సెంటర్‌కు బ్యాంకుల రిస్క్ మేనేజ్‌మెంట్ బృందాలు అనుసంధానం అయి ఉంటాయి.

సైబర్ నేరాలకు సంబంధించిన వివరాలు అందిన వెంటనే వారు స్పందిస్తారు. అనంతరం చర్యలు తీసుకుంటారు.బ్యాంకు అకౌంట్? నుంచి సైబర్ నేరగాళ్లు నగదును ఎక్కడికి మళ్లించుకుంటున్నారో గుర్తించి ఆ అకౌంట్?లను వెంటనే ఫ్రీజ్ చేస్తారు.నగదు విత్? డ్రా చేసుకునే అవకాశం లేకుండా అధికారులు కట్టడి చేస్తారు.నగదు పోగొట్టుకున్న బాధితులు ఆలస్యం చేయకుండా ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే డబ్బు రికవరీ చేయడం లేదా నేరగాళ్లు నగదు మళ్లించుకునే అవకాశం లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 05 - 03 - 2025

## నగదు లావాదేవీలను తగ్గించండి లేదంటే జేబుకు చిల్లే



దేశంలో ఇప్పటికీ డిజిటల్ లావాదేవీల కంటే నగదు లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే ప్రజలను డిజిటల్ లావాదేవీల వైపు మళ్లించడానికి ఆదాయపన్ను శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్ద మొత్తంలో జరిగే నగదు లావాదేవీలపై ఆంక్షలు విధించింది. కొన్ని రకాల నగదు లావాదేవీలపై ఏకంగా 100 శాతం వరకు పెనాల్టీ విధించనున్నట్లు తెలిపింది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 269 సహా మరికొన్ని సెక్షన్ల కింద పరిమితికి మించి నగదు లావాదేవీలు చేస్తే నోటీసులతో పాటు పెనాల్టీ పడే అవకాశం ఉంది. ఇప్పుడు 2025-26 సంవత్సరానికి సంబంధించి జూలై 31లోగా ఆదాయపుపన్ను రిటర్న్ ఫైలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 100 శాతం వరకు పెనాల్టీ పడే అవకాశం ఉన్న నగదు లావాదేవీల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. లోన్‌లు, డిపాజిట్‌లు, అడ్వాన్స్‌లు ఇవ్వడం లాంటి వాటి కోసం రూ.20 వేల కంటే ఎక్కువ నగదును ట్రాన్స్‌ఫర్ చేయకూడదు. ఒకవేళ అలాచేస్తే సెక్షన్ 269 కింద అంతే మొత్తం పెనాల్టీ పడుతుంది.

2. బ్యాంకు నుంచి ఒకే రోజు రూ.2 లక్షలకు మించి నగదును తీసుకోవడానికి వీల్లేదు. సెక్షన్ 269 ప్రకారం రూ.2 లక్షలకు మించి నగదును తీసుకుంటే అంతే మొత్తంలో జరిమానా పడే ఛాన్స్ ఉంది.


3. లోన్లు, డిపాజిట్ల కింద తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించేటప్పుడు రూ.20 వేల వరకే నగదు రూపంలో చెల్లించవచ్చు. అంతకు మించి చేస్తే సెక్షన్ 269 ప్రకారం 100 శాతం పెనాల్టీ పడుతుంది.

4. వ్యాపారానికి సంబంధించిన నగదు లావాదేవీలను రూ.10 వేలకు మించి చేయకూడదు. రూ.10 వేలకు మించి నగదు లావాదేవీలు చేస్తే సెక్షన్ 40(3) ప్రకారం పెనాల్టీ పడే ఛాన్స్ ఉంది.

5. ఐటీ యాక్ట్?, సెక్షన్ 80%+% ప్రకారం రూ.2 వేలకు మించి నగదు రూపంలో విరాళాలను తీసుకోకూడదు. అలాచేస్తే ఐటీ రిటర్న్? క్లెయిమ్ చేసుకోలేరు. పైగా పెనాల్టీ కట్టాల్సి వస్తుంది.

## ఏఐజీ హాస్పిటల్స్ 800 కోట్ల పెట్టుబడి

### హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్న సంస్థ



ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టాన్ని కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆంకాలజీ సెంటర్లలో ఇది మూడోది కావడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇది తొలుతది. క్యాన్సర్ అడ్వాన్స్ థెరపీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఐజీ..ఐబీఏ నుండి అధునాతన ప్రొటాన్ బీమ్ థెరపీలో క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇందుకోసం బెల్జియం కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న ఐబీఏతో జట్టుకట్టింది. ప్రొటాన్ బీమ్ థెరపీ అనేది రేడియోషన్ థెరపీలో అత్యంత ఖచ్చితమైన సమాచారం ఇవ్వనున్నది. ఇది అసాధారణమైన ఖచ్చితత్వంతో కణితులను లక్ష్యంగా చేసుకొని వైద్య సేవలు అందిస్తుంది. అలాగే చుట్టుపక్కలవున్న ఆరోగ్యకరమైన కణజాలాలకు హానిని గణనీయంగా తగ్గించడం ఈ థెరపీ ప్రత్యేకత. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ కాంయపస్‌లోనే నెలకొల్పుతున్న ఈ సెంటర్ 300 పడకల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆంకాలజీ సెంటర్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది. ఏఐజీ హాస్పిటల్స్‌లో మేము చేసే ప్రతి పనిలోనూ రోగులను కేంద్ర బిందువుగా ఉంచడమే మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శణం. ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టమ్, ఐబీఏతో వ్యూహాత్మక భాగస్వామ్యంతో అత్యాధునిక సంరక్షనను అందించే మా లక్ష్యంలో ఒక పరివర్తనాత్మక ముందడుగును సూచిస్తాయి. ఇందుకోసం గచ్చిబౌలీ క్యాంపస్‌లో క్యాన్సర్ రోగులకోసం ప్రత్యేకంగా 300 పడకలతో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నాం.

## దూసుకుపోతున్న ఎల్ఐసీ

### 2024లో 15 శాతం వృద్ధిని సాధించిన సంస్థ




ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది. 2024 సంవత్సరంలో నూతన బిజినెస్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 14.64 శాతం వృద్ధిని సాధించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ విషయాన్ని వెల్లడించింది. బీమా రంగ ఇండస్ట్రీ 14.41 శాతం వృద్ధిని సాధించగా, ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు 14.55 శాతం వృద్ధి కనబరిచాయి. గడిచిన 12 నెలల్లో ఎల్ఐసీ రూ.2,33, 073.36 కోట్ల ప్రీమియం వసూళ్లు జరపగా, క్రితం ఏడాదిలో రూ.2,03,303 కోట్లుగా ఉన్నాయి. మొత్తంమీద లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ రూ.4,02,773.18 కోట్ల మేర ప్రీమియం కలెక్షన్లు జరిపాయి. దీంట్లో ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు రూ.1,69,699.83 కోట్ల మేర ప్రీమియం వసూళ్లు చేశాయి. 2023లో వసూలు చేసిన రూ.1,48,323.21 కోట్లతో పోలిస్తే 14.41 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో ఇండివిజ్యూవల్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 4.92 శాతం వృద్ధిని సాధించింది. రూ.58, 486.69 కోట్ల నుంచి రూ.61,365.75 కోట్లకు పెరిగాయి. గడిచిన సంవత్సరంలో ఎల్ఐసీ 1.96 కోట్ల పాలసీలు, స్కీంలను జారీ చేసింది. అంతక్రితం ఏడాది విక్రయించిన 2.01 కోట్ల పాలసీలతో పోలిస్తే 2.72 శాతం తగ్గాయి.

## డీ-మార్ట్ లాభం 723 కోట్లు




డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.723.54 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.690.41 కోట్ల కంటే ఇది 4.8 శాతం అధికమని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 17.68 శాతం ఎగబాకి రూ.15,972.55 కోట్లకు చేరుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.13,572.47 కోట్లుగా ఉన్నది. నిర్వహణ ఖర్చులు 18.52 శాతం ఎగబాకి రూ.15,001.64 కోట్లకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ నెవెల్లీ నోరోన్హా మాట్లాడుతూ..పలు ఎఫ్ఎంసీజీ విభాగ ఉత్పత్తులను తగ్గించడం. మెట్రో నగరాల్లో స్టోర్లు అధికమవడం వల్లనే ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపుతున్నదన్నారు. గత త్రైమాసికంలో ఆన్‌లైన్‌లో ఆర్డర్లు 21 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది.

# పారిశ్రామికం వెలవెల!

### పెట్టుబడిదారుల్లో గుబులు రేపుతున్న కక్షా రాజకీయాలు



రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఏపీలో భారీగా పారిశ్రామికవాడల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు హైడ్రా వంటి కొత్తకొత్త వ్యవస్థలతో ప్రభుత్వమే ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేయడంతో రాష్ట్ర భవిష్యత్తుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఏర్పడాలి. ఆ తరువాత శాంతిభద్రతలు అదుపులో ఉండడం, సహృద్భావ వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలు ప్రభావితం చేస్తాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి. పదేళ్లపాటు సజావుగా సాగిన పారిశ్రామిక రంగంలో ఓ విధమైన స్తబ్ధత నెలకొన్నది. ప్రభుత్వంలోని ప్రముఖుల ప్రతీకార రాజకీయాలకు పాల్పడటంతో అశాంతి నెలకొన్నది. విపక్ష నేతలే లక్ష్యంగా రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి విచారణలు, దర్యాప్తులు చేపట్టడంతో అలజడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు అక్రమ నిర్మాణాల పేరుతో చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పేదల గుడిసెలతోపాటు భారీ భవంతులను కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో కొత్తగా ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు వెనక్కితగ్గుతుండగా, అన్నీ సవ్యంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన యజమానులు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాలకు ఎంతో ప్రధానమైన సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అప్పటి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ప్రముఖ కంపెనీ కేన్స్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక అది గుజరాత్‌కు మకాం మార్చడం గమనార్హం. ముఖ్యంగా గుజరాత్‌లో ఇప్పటికే పలు సెమీకండక్టర్ల కంపెనీలు కొలువుదీరి అక్కడి ఎకోసిస్టం అభివృద్ధి కావడం, మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడంతో సెమీకండక్టర్ కంపెనీలు గుజరాత్‌కు క్యూ కడుతున్నాయి.

#### ఎగరేసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్

ఇదిలావుంటే, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఇటీవల పరిశ్రమల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో 100 పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒక్కో ఇండస్ట్రియల్ పార్క్ 100 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని అధికారులకు స్పష్టంచేశారు. అంతేకాకుండా కొత్త ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలైన్ల అభివృద్ధి, ఇతర నగరాలతో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు స్పష్టమైన కార్యప్రణాళికలు ప్రకటించారు. ముఖ్యంగా గతంలో ఏర్పాటుచేసిన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు భూములను సరసమైన ధరలకు సమకూర్చడంతోపాటు అనేక విధాలుగా పన్నురాయితీలను ప్రకటించింది. దీంతో తెలంగాణకు వచ్చే పెట్టుబడులకు ఏపీకి తరలిపోతున్నాయి. ఏపీలో సుస్థిర ప్రభుత్వం, కేంద్రం సహకారం పుష్కలంగా ఉండటం, శాంతిభద్రతల సమస్య లేకపోవడంతో పెట్టుబడిదారులు అక్కడివైపు చూస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా లేదని, కక్షపూరిత రాజకీయాలతో తమకు నష్టం జరుగుతున్నదని పెట్టుబడిదారులు భయపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ఒప్పందాల పేరుతో హడావుడి చేస్తున్నప్పటికీ వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదని, దీన్నిబట్టి రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు. కక్షపూరిత చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెట్టుబడి పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. మన పెట్టుబడి సురక్షితమేనా? ఇక్కడ పెట్టుబడి వల్ల మనకు లాభాలొస్తాయా? అనే విషయాలు వారు ఆలోచిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు మాత్రమే చేపట్టాలి.

## ఒకే ఐటీఆర్ ఓ గేమ్ ఛేంజర్
## దంపతులకు సంయుక్త ఐటీ రిటర్న్




### కొత్త పన్ను విధానంలో కల్పించాలి
### కేంద్రానికి ఐసీఏఐ బడ్జెట్ సూచన
### మరికొన్ని కీలక ప్రతిపాదనలూ సిఫారసు

మరో మూడు వారాల్లో కేంద్ర బడ్జెట్ రానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పద్దును ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) తమ ప్రీ-బడ్జెట్ మెమరాండంలో కేంద్ర ప్రభుత్వానికి ఓ సూచన చేసింది. నూతన పన్ను విధానంలో భార్యాభర్తలకు ఒకే ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను కలిసి దాఖలు చేసే అవకాశం కల్పించాలన్నదే ఆ సూచన. ఈ జాయింట్ ట్యాక్సేషన్ స్కీం కుటుంబాలకు లాభిస్తుందని, అంతేగాక పన్ను ఎగవేతలకూ చెక్ పెట్టినట్టవుతుందని పేర్కొన్నది. 'కొత్త పన్ను విధానంలో పైండ్లైన ట్యాక్స్ పేయర్ జంటలకు తమ భాగస్వామితో కలిసి సంయుక్త ఐటీఆర్ దాఖలును ఎంచుకొనే వీలు కల్పించాలి. అలాగే వేర్వేరుగా ఐటీఆర్‌లను దాఖలు చేసే అవకాశం కూడా ఇవ్వాలి' అని ఐసీఏఐ సూచించింది. ఏది ఎంచుకుంటారో ట్యాక్స్ పేయర్స్‌కే వదిలేయాలన్నది.

#### ఇప్పటిదాకా..

ఐటీఆర్ దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలను ఎంచుకొనే వెసులుబాటు ఉన్నది. కొత్త పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎటువంటి పన్నులూ చెల్లించనక్కర్లేదన్న విషయం తెలిసిందే. అయితే ఈ జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు దాన్ని రెట్టింపు చేయాలని, పన్ను మినహాయింపును రూ.6 లక్షలకు పెంచాలని ఐసీఏఐ సూచించింది. ఇక పాత పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలదాకా పన్ను మినహాయింపున్నది. ఈ క్రమంలోనే జాయింట్ ఐటీఆర్ ప్రతిపాదనను ఐసీఏఐ తీసుకురాగా, జీవన వ్యయాలు పెరిగినందున పన్ను మినహాయింపును కూడా పెంచాల్సిన అవసరం ఉందని గుర్తుచేస్తున్నది. దీంతో ఇప్పుడిది సోషల్ మీడియాలో ట్రెండింగ్ ఉన్నది.

#### ఇదీ సంగతి..

నిజానికి దంపతులకు జాయింట్ ట్యాక్సేషన్ అనేది కొత్తదేమీ కాదు. ఆయా అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్నదే. అమెరికా, బ్రిటన్‌లలో భార్యాభర్తలు సంయుక్తంగా ఆదాయ పన్ను రిటర్నును దాఖలు చేసే వీలున్నది. దీనివల్ల విడివిడిగా ఐటీఆర్‌లను దాఖలు చేస్తున్నవారితో పోల్చితే పన్ను మినహాయింపు, పన్ను శ్లాబులు పెరుగుతుండటంతో చాలామంది జాయింట్ ఐటీఆర్‌లనే ఎంచుకొని పన్ను భారాన్ని తగ్గించుకుంటున్నారు. ఈ క్రమంలో భారత్‌లోనూ దంపతులకు జాయింట్ ఐటీఆర్ దాఖలుకు అవకాశమిస్తే కుటుంబాలపై పన్ను భారం తగ్గి, ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని, గృహస్తులకు మేలు జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకూ జరుగుతుందని ఐసీఏఐ అభిప్రాయపడుతున్నది.

#### పన్ను రేట్లు తగ్గాలి: అసోచామ్

రాబోయే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లను తగ్గించడంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తప్పక దృష్టి సారించాలని అసోచామ్ తమ ముందస్తు బడ్జెట్ నివేదికలో అభిప్రాయపడింది. కార్పొరేట్ పన్ను రేట్లు ఇతర దేశాలతో పోల్చితే పోటీగానే ఉన్నాయన్న ఈ వ్యాపార, పారిశ్రామిక సంఘం.. వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు మాత్రం తగ్గాల్సిన అవసరం ఉందని గట్టిగా పేర్కొనడం గమనార్హం. గరిష్ఠంగా హాంకాంగ్‌లో 15 శాతం, శ్రీలంకలో 18 శాతం, సింగపూర్‌లో 22 శాతం, బంగ్లాదేశ్‌లో 25 శాతంగా ఉన్నాయని గుర్తుచేసింది.

#### ఐసీఏఐ సూచనలివే..

జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపుంటే పన్ను మినహాయింపు.

సర్‌చార్జ్ వర్తింపు పరిమితి రూ.50 లక్షల నుంచి రూ.కోటికి పెంపు.

వార్షిక ఆదాయం కోటి-రూ.2 కోట్ల మధ్య ఉంటే సర్‌చార్జ్ 10%.

రూ.2-4 కోట్ల మధ్య ఉంటే 15%.

రూ.4 కోట్లు దాటితే సర్‌చార్జ్ 25%.

ఉద్యోగులైతే భార్యాభర్తలిరువురికీ స్టాండర్డ్ డిడక్షన్‌ను వర్తింపజేయాలి.

ప్రతిపాదిత ట్యాక్స్ శ్లాబులు

జాయింట్ ఐటీఆర్‌లను దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు వర్తించే ట్యాక్స్ శ్లాబులనూ ఐసీఏఐ సూచించింది.

**రూ.6 లక్షలదాకా పన్ను ఉండదు**

**రూ.6-14 లక్షల వరకు 5%**

**రూ.14-20 లక్షల వరకు 10%**

**రూ.20-24 లక్షల వరకు 15%**

**రూ.24-30 లక్షల వరకు 20%**

**రూ.30 లక్షలపైన 30%**

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు
## ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? నూతన సంవత్సరంలో బంగారం రేట్లు కాస్త స్థిరంగానే కొనసాగుతున్నాయి. గురువారంతో పోల్చుకుంటే ఈ రోజు (డిసెంబర్ 11న) బంగారం ధరల్లో స్వల్పంగా పెరుగుదల నమోదైంది. ఈ నేపథ్యంలో నేడు (డిసెంబర్ 11న) ఉదయం 7.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 79, 630 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 72, 860గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 79, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 010కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 72, 680కి చేరింది. వెండి ధర మాత్రం పెరిగింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 79, 480, రూ. 72, 860
విజయవాడలో రూ. 79, 480, రూ. 72, 860
ఢిల్లీలో రూ. 79, 630, రూ. 73, 010
ముంబైలో రూ. 79, 480, రూ. 72, 860
వడోదరలో రూ. 79, 530, రూ. 72, 910
కోల్‌కతాలో రూ. 79, 480, రూ. 72, 860
చెన్నైలో రూ. 79, 480, రూ. 72, 860
బెంగళూరులో రూ. 79, 480, రూ. 72, 860
కేరళలో రూ. 79, 480, రూ. 72, 860
పుణెలో రూ. 79, 480, రూ. 72, 860

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 01, 100
విజయవాడలో రూ. 1, 01, 100
ఢిల్లీలో రూ. 93, 600
చెన్నైలో రూ. 1, 01, 100
కోల్‌కతాలో రూ. 93, 600
కేరళలో రూ. 1, 01, 100
ముంబైలో రూ. 93, 600
బెంగళూరులో రూ. 93, 600
వడోదరలో రూ. 93, 600
అహ్మదాబాద్‌లో రూ. 93, 600

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332